RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 11 డిసెంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:161

# విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఇక్కడికి వచ్చా

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ఉద్యమ కాలంలో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు ఆకాంక్షించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చారిత్రాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయానికి గత వైభవం తీసుకురావడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

విశ్వవిద్యాలయ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వులను విడుదల చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్, డిజైన్లను విద్యార్థుల సూచనల కోసం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 108 సంవత్సరాల చరిత్ర కలిగి దేశంలోనే అత్యంత పురాతన యూనివర్సిటీల్లో 7 వ స్థానం, దక్షిణ భారత దేశంలో 3 వ ప్రాధాన్యత కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అలనాటి స్ఫూర్తితో భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకునే క్రమంలో అందరినీ కలవాలని వచ్చానని చెప్పారు.

"గుండె నిండా అభిమానంతో యూనివర్సిటీకి వచ్చా. ఆర్ట్స్ కాలేజీ ముందు నిలబడి విశ్వవిద్యాలయ అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు రచించడానికి వచ్చాను. ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఇక్కడికి వచ్చా.

సమాజానికి ఏ సమస్య వచ్చినా యూనివర్సిటీ విద్యార్థులు కదలడం వల్లే ఆ సమస్యకు పరిష్కారం లభించింది. అందులో తెలంగాణ ఉద్యమం కూడా. ఉద్యమాలతో విద్యార్థులు ఏమీ ఆశించలేదు. వారు స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కావాలని అడిగారు.

యూనివర్సిటీని కాలగర్భంలో కలపడానికి కొందరు కుట్రలు పన్నారు. ఉస్మానియా ప్రపంచానికి దిక్సూచిలా గొప్పగా ఎదగాలన్నది నా సంకల్పం. విద్య ఒక్కటే అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. వెనుకబాటు నుంచి బయటపడేస్తుంది. ఆత్మగౌరవం పెరుగుతుంది. తల్లిదండ్రుల్లో ఆనందం నింపుతుంది.

చదువుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలి. సమస్యలొచ్చినప్పుడు నిటారుగా నిలబడి కొట్లాడండి. ప్రపంచాన్ని నడిపించగలరని నిరూపించాలి. నిబద్ధతతో కృషి చేయండి. ఇక్కడున్న వారిలోనే రేపు ఇలాంటి వేదిక నుంచి మాట్లాడే అవకాశం రావొచ్చు. మీలో కొందరు నాయకులై రాష్ట్రాన్ని పాలించాలని కోరుకుంటున్నా.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. నిజమైన సంక్షేమం పేద వాడికి చేరాలి. సామాజిక సమస్యలపై శాశ్వత పరిష్కారం కావాలని మేం ప్రయత్నిస్తున్నాం.

ప్రతి బడిలో వినిపించాల్సిన 'జయ జయహే తెలంగాణ..' గీతం గత పదేళ్లుగా తొక్కి పెడితే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రాష్ట్ర గీతంగా మార్చాం. బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించాం.

30-40 ఏళ్లుగా రగిలిన వర్గీకరణ అంశం దళిత బిడ్డల మధ్య విభజన రేఖను గీసింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు. ఈ సామాజిక సమస్యను పరిష్కరించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ.

గడిచిన వందేళ్లుగా ఈ దేశంలో బలహీన వర్గాల లెక్కలు లేవు. ప్రభుత్వం ఆలోచన చేసి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ కుల రాజకీయ గణన పూర్తి చేశాం. తద్వారా కేంద్రంపై ఒత్తిడి పెరిగి 2026 లో చేపట్టే జన గణనలో ఆ అంశాన్ని చేర్చారు.

దళితులు, ఆదివాసీలు, గిరిజనులు. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదిస్తేనే ఈ స్థాయిలో ఉన్నా. ఇలాంటి అవకాశం ఏ ఒక్కరికో వస్తుంది. అందుకే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఏదైనా చేయాలన్న సంకల్పం నాలో ఉంది.

మనకు విద్య అందుబాటులో ఉంది కానీ నాణ్యమైన విద్య అందకపోవడమే సమస్య. నైపుణ్యం కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేరుతో వేర్వేరుగా పాఠశాల నిర్వహణ వల్ల వివక్ష ఎలా రూపుమాపగలం.

అందుకే ఆలోచన చేసి విద్యార్థులంతా ఒకే క్యాంపస్ లో చదువుకోవాలన్న లక్ష్యంగా మహాత్మాగాంధీ గారి స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ చేపట్టాం.

విద్య కోసం పెట్టే ఖర్చు భవిష్యత్తరాల కోసం పెట్టుబడిగా చూస్తున్నాం. పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంది. పరిశోధనల్లో ఇబ్బంది పడొద్దు. ప్రపంచంతో పోటీ పడాలి. ఆత్మస్థయిర్యం కోల్పోవద్దు. నాలెడ్జ్ వేరు, కమ్యునికేషన్ వేరు. నాలెడ్జ్, కమిట్మెంట్, కన్విక్షన్ దేశంలో ఏ స్థాయికి ఎదగడానికైనా ఉపయోగపడుతుంది.

యూనివర్సిటీలో నియామకాలు, నిర్ణయాల్లో ఎవరి పైరవీలు ఉండవు. రాజకీయ జోక్యం ఉండదు. పైరవీ చేసే వారి ఉద్యోగం తీసేద్దాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోండి. పిల్లల జీవితంతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. కావలసిన సహకారం అందించే బాధ్యత మాది" అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , సలహాదారులు కేశవ రావు , వేం నరేందర్ రెడ్డి , నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం , ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ కాశీం , ప్రజా ప్రతినిధులు, పలు విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు, అధికారులు పాల్గొన్నారు.








# మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత సమయానికి పూర్తి చేయాలి

## ఉప ముఖ్యమంత్రి భట్టి



మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

కింది స్థాయిలో పనిచేసే అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలి.. ఉన్నతాధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను క్వాలిటీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి? నిర్ణీత సమయానికి పనులు పూర్తి కావాలంటే ఏ తరహాలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించాల్సిన తీరుపై డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు.

పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు థర్డ్ పార్టీ ఏజెన్సీతో క్వాలిటీ చెక్ జరగాలని మున్సిపల్ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనుల్లో అలస్యం జరిగితే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటాయని ఆ పరిస్థితి ఏర్పడవద్దని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మధిర మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నూతన భవన నమూనాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పరిశీలించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ క్రమంలో స్థానికులు మంచి నీరు, వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒకవైపు మరోవైపు వేగంగా నాణ్యతతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ వారి సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మున్సిపల్ వార్డుల వారీగా పరిస్థితిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన నిర్ణయాలు కూడాఉంటాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం




సికింద్రాబాద్.. రాణిగంజ్ డిపోలో 65 ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. రాణిగంజ్ నుండి తార్నాక వరకు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రజా పాలన ప్రభుత్వం ప్రారంభమై రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో మహిళలకు ఆర్టీసీ లో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్ కరీంనగర్ నిజామాబాద్ తదితర ప్రాంతాలకు ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నట్లు తెలిపారు. 251 కోట్ల మంది మహిళలు 8500 కోట్ల సార్లు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించినట్లు తెలిపారు. ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్య పరిస్థితి తెలంగాణలో రాకుండా ఈవి పాలసీతో పాటు స్క్రాప్ పాలసీని తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమాన్ని భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. నూతన బస్సుల కొనుగోలు ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఐటీ కారిడారులతోపాటు గ్రామీణ ప్రాంతాలకు బస్సుల కనెక్టివిటీని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎనిమిది వందల ఎలక్ట్రికల్ బస్సులో నడుస్తున్నాయని రాబోయే రెండేళ్లలో 2000 పైగా బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.



ప్రజాబలం

11 డిసెంబర్ 2025 గురువారం

# నినాదంగా అవినీతి అంతం

భారతదేశంలో అవినీతి అన్ని రంగాల్లో, అన్ని రకాల సేవల్లో పేరుకుపోయింది. రేషన్ కార్డ్ పొం దడం నుంచి పరిశ్రమల స్థాపన వరకు అన్నిచోట్ల చేయి తడపాల్సిన దుస్థితి ఏర్పడింది. చిన్న చిన్న పనులు చేసే కాంట్రాక్టర్లకు తమ పనులు జరగాలంటే అవినీతి అనే ఆయుధాన్ని ఉపయోగించాల్సిందే. ప్రభుత్వ సేవలందించే ఉద్యోగులు.. వారి సేవలు పొందే ప్రజల మధ్య అవినీతి రాజ్యమేలుతుంది.ప్రభుత్వం ఉచితంగా అందించే విద్య, వైద్య సేవల్లోనూ లంచం ఇవ్వందే పనులు జరగడం లేదు. అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించే చట్టాలు ఉన్నప్పటికీ, హెచ్చరికలు చేస్తున్నప్పటికీ సమాజంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. అవినీతి, అధికారం ఒకే నాణేనికి రెండు ముఖాలుగా మారిపోయాయి. ప్రపంచమంతటా పేరుకున్న అవినీతి, దాని నిర్మూలనకు ఉన్న చట్టాలపై కనీస అవగాహన, తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం జరుగుతుంది. 2003, అక్టోబర్ 31న ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందాన్ని ఆమోదించింది. దానిపై సమితిలోని 190 సభ్యదేశాలు సంతకాలు చే యడంతో ప్రపంచంలో అవినీతిపై పోరాటాన్ని చట్టపరమైన విధిగా పరిగణించడం మొదలైంది.ఇదే సదస్సులో ప్రతి ఏడాది డిసెంబర్ 9న ప్రపంచవ్యాప్తంగా 'అవినీతి వ్యతిరేక దినోత్సవం' జరపాలని ఐరాస నిర్ణయించింది. ప్రపంచంలో అవినీతి లేని దేశం, రం గం లేకపోవడాన్ని ఊహించలేం. అవినీతి అనేది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక క్యా న్సర్ ముప్పుగా మారింది. పేదల అభివృ ద్ధి కోసం అమలుచేసే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు అందని స్థితి నెలకొన్నది. వారి అభివృద్ధి కోసం అమలు చేసిన పథకాల్లో అవినీతి ఉన్న కారణంగా ఆశించిన ఫలితాలు రావడం లేదు. పేదవర్గాల జీవన ప్రమాణాలు, కొనుగోలు శక్తి పెరగక 'సామాన్యుని సాధికారిత' అనేది ఒక కలగానే మిగిలిపోతున్నది.అవినీతి నిర్మూలనకు వ్యతిరేకంగా మన దేశంలో ప్రభుత్వాలు, ఎన్జీఓలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా అవినీతి వ్యతిరేక పోరాటాలు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఈ ఏడాది అవినీతి సూచీలో భారత్ ర్యాంకు మరింత దిగజారడమే దీనికి ఉదాహరణ. ప్రపంచ దేశాల అవినీతి సూచీలో భారత్ స్థానం అంతకంతకూ దిగజారుతుండడం ఆందోళన కలిగించే అంశమని చెప్పొచ్చు.ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏ మేరకు రాజ్యమేలుతుందనేది నిపుణులు, వ్యాపారవేత్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్' అనే సంస్థ సున్నా నుంచి 100 పాయింట్లను కేటాయిస్తుంది. సున్నా అయితే అవి నీతి ఎక్కువని, 100 అంతకంటే ఎక్కువగా ఉంటే అవినీతి రహితమని పేర్కొంటుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రాన్స్‌పరెన్సీ ఇం టర్నేషనల్ సంస్థ వెల్లడించిన అవినీతి సూచీకి సంబంధించి 180 దేశాలపై సర్వే నిర్వహించింది.ఈ అధ్యయనంలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలో నిలిచింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉంటే, 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో నిలవడం గమ నార్హం. తాజాగా భారత్ 96వ స్థానంలో ని లవడం చూస్తుంటే దేశంలో అవినీతి ఏ మేర రాజ్యమేలుతుందనేది అర్థమవుతుంది. అవినీతి చిన్నగా మొదలై ఏడు తలల విషనాగులా మారిపోయింది. ఒక్క భారత దేశంలోనే అవినీతి పుట్టలు కోకొల్లలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయాల్లో ఉ న్నంత అవినీతి మరెక్కడా లేదు. అవినీతి అడ్రస్ రాజకీయాలే. ఇది ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. కనీస మౌలిక వస తులు కూడా ఇవ్వకుండా రోజు రోజుకూ బీదవారిగా మార్చేస్తుంది. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకూ.. దేశాల నుం చి విదేశాల వరకూ అన్ని చోట్లా అవినీతి పంజా విసురుతూనే ఉంది.అవినీతి వల్ల మానవహక్కుల ఉల్లంఘన జరుగుతుంది. దీనితో నేరాలు పెరుగుతున్నాయి. పేదరికంలో ఉన్న దేశాల్లో అవినీతి తక్కువగానే ఉన్నప్పటికీ.. అభివృద్ధి చెందుతున్న దేశా ల్లో అవినీతి మాత్రం ఎక్కువగానే ఉంటుం ది. ఒకప్పుడు లంచం తీసుకోవడాన్ని అడ్డుకునే జనం మొన్నటి ఎన్నికల్లో జనం ఏ పార్టీ ఎక్కువ ముట్టజెప్పుతుందో ఆ పార్టీకి మాత్రమే ఓటు వేస్తామని బహిరంగంగా ప్రకటించింది.మరి పార్టీలు కూడా గెలిచాకా ప్రజలకు కష్టపడి సంపాదించుకునే విధానాన్ని మార్చి ఉచితాలను అందిస్తుం ది. దీంతో ఉచితాలకు జనం మరుగుతున్నారు. ఇంతటి తెగింపుకు రావడానికి భా రతదేశంలో పెరిగిపోతున్న అవినీతి మాత్ర మే కారణం. ఒక ఉద్యోగం కొన్న ఉద్యోగి, లంచంతో పని జరిపించుకున్న సామాన్యుడు ఇలా ప్రతి ఒక్కరూ తమ హక్కును కాలరాసి అవినీతి వైపు మొగ్గుచూపుతూనే ఉన్నారుఅదే హక్కుగా భావిస్తున్నారు. ప్ర భుత్వం, ప్రైవేటు ఇలా ఏ రంగం చూసుకు న్నా డబ్బులు ఇవ్వనిదే పని జరగని స్థాయి కి చేరుకుంది. ప్రభుత్వ నిధులు, పాలసీలు, పథకాలు అల్లంత దూరాన ఆగిపోతున్నా యి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పలు అభివృధి సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న కుంభకోణాలు అవినీతికి అడ్డాగా మారి అభివృద్ధిని అడ్డుకుంటుందనడంలో సందేహం లేదు.అవినీతిని అంతమొందించేందుకు నీతి నిజాయితీ అనే ఉద్యమానికి నడుం కట్టా లి. అవినీతికి వ్యతిరేకంగా దేశంలోని ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా మారాలి. నీతి, నిజాయితీ, మానవీయ విలువలు వంటి అంశాలను పాఠశాల, కళాశాలల స్థాయిలో పాఠ్యాంశంగా చేర్చాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసేలా విద్యార్థులకు అవగాహన కలిగించాలి. యువత లో అవినీతి నిర్మూలన చట్టాల మీద సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి. నీతి నిజాయితీతో చట్టబద్ధంగా విధులు నిర్వర్తించే ఉద్యోగులను అవార్డులతో సత్కరిం చాలి.ప్రజల్లో ప్రశ్నించే తత్వం.. పాలకుల్లో, అధికారుల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెరిగినప్పుడే అవినీతి అంతమయ్యే అవకాశముంటుంది. ప్రభుత్వ రంగ సంస్థ లు విడుదల చేస్తున్న నిధులు.. పనితీరును పారదర్శకంగా చూపగలిగితే కొంత మేర అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు. ప్రతీ పౌ రుడికి ఆయుధమైన సమాచార హక్కు చట్టాన్ని మరింత పటిష్టం చేసి అవినీతికి పాల్పడుతున్న అధికారులు, వ్యవస్థకు సం బంధించిన సమాచారాన్ని సేకరించి కోర్టులలో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖ లు చేసే అవకాశాన్ని మరింత వేగవంతం చేయాలి.అవినీతి నిర్మూలనను ప్రతి పౌ రుడు ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరముంది. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అనేది వదిలిపెట్టి ప్రతీ పౌరు డు చైతన్యం ప్రదర్శించి అవినీతిని పారద్రోలేందుకు ఉద్యమం చేయాలి. అవినీతి నిర్మూలన చట్టాలపై అవగాహన పెంచుకొని దేశాన్ని, రాష్ట్రాలను అవినీతి రహితం గా మార్చుకుందాం. ప్రభుత్వం, పౌరసమాజం, మహిళా శక్తి, యువత, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా ఉద్యమించి అవినీతి ర హిత భారత్ నిర్మాణానికి పాటుపడదాం.

# గ్లోబల్ సమ్మిట్ ను సందర్శించిన 3 వేల మంది విద్యార్థులు








హైదరాబాద్, డిసెంబర్ 10 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను నేడు (బుధవారం) పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. ఈనెల 8 ,9 తేదీలలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన స్టాళ్లలో తమ ప్రాడక్టులను ప్రయివేటు సంస్థలు ప్రదర్శించాయి. నేడు ప్రధానంగా నగరంతోపాటు వివిధ జిల్లాల నుండి ప్రత్యేకంగా వచ్చిన ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. ప్రాధానంగా ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి, చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళు ఏర్పాటు చేశారు. ప్రతీ స్టాళ్లను విద్యార్థులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

కాగా, భారత్ ఫ్యూచర్ సిటీలో బుధవారం నుండి 13 వ తేదీ (శనివారం ) వరకు నిర్వహిస్తున్న ప్లీనరీ సెషన్లలో నేడు జరిగిన యూత్ ఎంటర్ప్రెన్యూషిప్ అనే అంశంపై జరిగిన రెండు సదస్సులలో దాదాపు మూడు వేల మంది పాల్గొన్నారు. వీరిలో గురుకుల పాఠశాలల నుండి 1000 మంది లార్డ్స్ కళాశాల నుండి 700 మంది, వివిధ డిగ్రీ కళాశాల నుండి 1200 మంది, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు 500 పాల్గొన్నారని నిర్వాహకులు వెల్లడించారు. నేడు ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో %షవ% -హబ్ సి.ఈ.ఓ విద్యార్థులతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం సదస్సుకు ప్రముఖ సినీ నటుడు రానా దగ్గుబాటి విద్యార్థులతో ముచ్చటించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మనో జాగృతి సంస్థ కౌమార దశలో మానసిక పరిపక్వత అనే అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కోసం దాదాపు 56 బస్సులను ఏర్పాటు చేశారు. ప్లీనరీ సెషన్ లో భాగంగా మహిళా సంక్షేమం, సంస్కృతీ (విమెన్ రైజింగ్ ) అనే అంశంపై రెండు సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.

# నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు: యువతకు సూచించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంచుకోగలిగితేనే యువత తాము కోరుకున్న ఉద్యోగాలను పొందగలుగుతారని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. కాలానుగుణంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన వారే తమ వృత్తులో నిలదొక్కుకోగలుతారని అన్నారు. బుధవారం నాడు టీ-వర్క్స్ ప్రాంగణంలో 'పాత్ వే టు తైవాన్' పేరుతో జరిగిన తైవాన్ లో ఉద్యోగాల కల్పనకు జరిగిన మొదటి రౌండ్ ఇంటర్వ్యూల కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ- వర్క్స్ సిఇఓ జోగిందర్ తనికెళ్ల, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ ప్రతినిధి ఈడెన్ లియెన్ (%జు౧వఅ ౫ఱవఅ%) లు మంత్రి సమక్షంలో ఉద్యోగాల కల్పన, ఉన్నత విద్యా కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన ఒప్పందం( ఎంఓయు) పై సంతకాలు చేసారు. తైవాన్ కు చెందిన రియల్ టెక్, లాజిటెక్, మీడియాటెక్, విస్ట్రాన్, హిమాక్స్, కౌపాంగ్, ఐటీఆర్ ఐ (%Realtech, Logitech, Mediatek, Wistron, Himax, Coupang, ITRI%) దీని కోసం ముందుకొచ్చాయి. ఈ ప్రోగ్రాం ద్వారా ఇక్కడి విద్యార్థులను తైవాన్ కంపెనీలు మొదటి రౌండ్ ప్రాథమిక ఎంపిక ప్రక్రియ పూర్తి చేసుకుని తదుపరి దశలో తైవాన్ ను ఆహ్వానిస్తాయి. మొదటి విడతగా 20 ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు తొలిదశ ఇంటర్వ్యూల కోసం హాజరయ్యారు. తైవాన్ కంపెనీలు ప్రతిభావంతుల వేటలో దేశం మొత్తం మీద తెలంగాణాను ఎంపిక చేసుకున్నందుకు శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. తొలిదశ ఇంటర్వ్యూలు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరు నెలల పాటు ఇక్కడ (చైనీస్) మాండరిన్ భాషను నేర్చుకోవాల్సి ఉంటుంది. ఆతర్వాత మాండరిన్ భాష, సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు తైవాన్ లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. దీని కోసం 8 తైవాన్ కంపెనీలు ఇక్కడికి వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి (HDFC) బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్ చల్లవర్ తమ పరివర్తన్ (CSR) ఫండ్ కింద టీ-వర్క్స్ ఫౌండేషన్ కు రూ.1.5 కోట్ల నిధులను సమకూర్చనున్నట్టు శ్రీధర్ బాబు సమక్షంలో ప్రకటించారు. దీనిని పర్యావరణ అనుకూల విధానాల్లో వస్తూత్పత్తి, ఆవిష్కరణలు చేసే అంకుర సంస్థలకు సహాయనిధిగా అందజేస్తారు. కేవలం 2.2 కోట్ల జనాభా ఉన్న తైవాన్ చిప్ ల తయారీ, టెక్నాలజీ రంగాల్లో ప్రపంచమంతా ఆధారపడే స్థాయికి ఎదిగింది. భవిష్యత్తు టెక్నాలజీల గురించి తైవాన్ ముందు చూపు, శ్రమించే తత్వాన్ని తెలంగాణా యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. ప్రపంచ అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అనువర్తనం చెందడం వల్లే తైవాన్ కు ఇదంతా సాధ్యమైందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో తైవానీస్ యూనివర్సిటీలు తమ విద్యాసంస్థల ప్రాముఖ్యతను వివరించే స్టాళ్లను ఏర్పాటు చేసాయి. 12 వ తరగతి, డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులు తమ యూనివర్సిటీల్లో చేరితే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని యూనివర్సిటీల ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో టీ హబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కల్నల్ టి.ఎం. ప్రవీణ్ కుమార్, తైవాన్ ప్రభుత్వ సంస్థ టేలెంట్ తైవాన్ సిఇఓ జోనాథన్ లియావో, ప్రతినిధులు టెర్రా లిన్, ఇడెన్ లియెన్, హైదరాబాద్ ఐఐటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ. శివరామకృష్ణ వంజరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో రైల్వే అభివృద్ధి, సెమీకండక్టర్ పరిశ్రమల కోసం గళమెత్తిన ఎంపీ



న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రశ్నోత్తర సమయంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కీలక అంశాలను ఎంపీ గారు లేవనెత్తారు. గత రెండు సంవత్సరాలలో అనేక రైల్వే ప్రాజెక్టులు మంజూరైన నేపథ్యంలో, తాజాగా రామగుండం%-%మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్‌కు అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 4000 కోట్ల నిధులు అవసరమని రైల్వే శాఖ కోరినట్లు పేర్కొన్నారు.

అలాగే కుందన్‌పల్లి ప్రాంతానికి దాదాపు రూ. 100 కోట్లు, కున్నారం ఫ్లైఓవర్ మరియు మంథని వంతెన నిర్మాణానికి సుమారు రూ. 80 కోట్ల నిధుల అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాజెక్టులపై స్పష్టమైన టైమ్‌లైన్లు ఏమిటని రైల్వే శాఖను ఎంపీ గారు ప్రశ్నించారు.

దీనికి స్పందించిన గౌరవ రైల్వే మంత్రి గారు, అన్ని ప్రాజెక్టుల పనులను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, లైన్ స్టేటస్ కూడా ఇప్పటికే అప్‌డేట్ అయ్యిందని సభకు తెలియజేశారు.

అదేవిధంగా, ఐటి మంత్రిగా పెద్దపల్లి ప్రాంతంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ గారు తెలిపారు. ఈ ప్రాంతంలో ఐటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తే పరిశ్రమల విస్తరణకు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. గతంలో తెలంగాణకు రావాల్సిన ఒక సెమీకండక్టర్ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిన అంశాన్ని కూడా సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి ప్రాంత యువత ప్రతిభావంతులని, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ అందించి సెమీకండక్టర్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తే భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.

ఈ అంశాలపై ప్రభుత్వం తమకు ఒక విపులమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ అందజేసిందని, దానిని పరిశీలించి పార్లమెంట్‌లో విస్తృతంగా చర్చిస్తానని ఎంపీ గారు స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో సెమీకండక్టర్ ఫెసిలిటీ లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఏర్పాటు దిశగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# దక్షిణాదిలో 'జియో హాట్‌స్టార్' రూ.4 వేల కోట్ల భారీ పెట్టుబడి

**తమిళనాడు డిప్యూటి సిఎం మరియు దక్షిణాది సినీ దిగ్గజాల సమక్షంలో**

**25 సరికొత్త ప్రసారాల ప్రకటన**

**దక్షిణాదిలో వినోద రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు జియో హాట్ స్టార్ భారీ ప్రణాళికలు, ?4,000 కోట్లు పెట్టుబడులకు శ్రీకారం**

**సృజనాత్మక ప్రతిభ మరియు సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేయడానికి, ప్రోత్సహించడానికి తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం**

**దక్షణాది భాషల్లో ఒరిజినల్ సినిమాలు, బ్లాక్ బస్టర్ సినిమాలు మరియు హై-ఎంగేజ్మెంట్ సిరీస్ లతో కూడిన 25 సరికొత్త ప్రసారాల జాబితా వెల్లడి**

**నట దిగ్గజాలు కమల్ హాసన్, మోహన్ లాల్, నాగార్జున, రెహమాన్, విజయ్ సేతుపతిలతో పాటు దక్షణాది కళాకారులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలు హాజరు**



దక్షిణ భారత మీడియా, వినోద పరిశ్రమలో ఒక కీలకమైన ఘట్టానికి శ్రీకారం చుట్టింది జియో హాట్ స్టార్. దక్షిణాదిలో సృజనాత్మకతను కొత్త పుంతలు తొక్కించే దిశగా జియోహాట్‌స్టార్ తన మాతృ సంస్థ జియోస్టార్ రాబోయే ఐదు సంవత్సరాలలో ?4,000 కోట్లు పెట్టుబడి పెట్టబోతున్నట్లు ప్రకటించింది. చెన్నైలో మంగళవారం సాయంత్రం జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో గౌరవనీయ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి శ్రీ ఉదయనిధి స్టాలిన్, తమిళ భాషాభివృద్ధి, సమాచార శాఖ మంత్రి ఎంపి స్వామినాథన్, గౌరవనీయ పార్లమెంటు సభ్యులు పద్మభూషణ్ శ్రీ కమల్ హాసన్, ఇంకా దక్షిణాది సినీ, బుల్లితెర పరిశ్రమలకు చెందిన ప్రముఖుల సమక్షంలో ఈ విషయాన్ని వెల్లడించింది. జియోస్టార్‌లో రాబూఆ హెడ్ ఉ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సుశాంత్ శ్రీరామ్, జియోస్టార్ క్లస్టర్, ఎంటర్‌టైన్‌మెంట్ (సౌత్) హెడ్ కృష్ణన్ కుట్టి హాజరై.. భారతదేశ వినోద రంగంలో జియోహాట్‌స్టార్ తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు గురించి, భారతీయ కథా కథనాలను మరింత విస్తృత స్థాయిలో దక్షణాది ప్రేక్షకులకి అందించడానికి చేస్తున్న కృషి గురించి వివరించారు.

ఆ దిశగా జియోహాట్‌స్టార్ తమిళనాడు ప్రభుత్వంతో భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. తమిళనాడు ప్రభుత్వంతో లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేస్తున్నట్లు జియోహాట్‌స్టార్ ప్రకటించింది. రాష్ట్ర సృజనాత్మక, నిర్మాణ వ్యవస్థను వేగవంతం చేయడానికి ఉమ్మడి దృష్టిని ప్రతిబింబించేలా ఈ భాగస్వామ్యం ఉంటుంది. ఇందులో భాగంగా, జియోహాట్‌స్టార్ తమిళనాడు సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రాంతీయతకు పెద్ద పీట వేసి, కొత్త తరం కథలు, భౌగోళిక సరిహద్దులను దాటి వినూత్న కథలను భారీ స్థాయిలో పరిచయం చేయాలన్నది ఈ ఒప్పందం ఉద్దేశ్యం. ఆ దిశగా జియోహాట్‌స్టార్ నవతరం చిత్రనిర్మాతలు, రచయితలు, ఎడిటర్లు మరియు డిజిటల్ కథకులను ప్రోత్సహించే విధంగా రైటింగ్ ల్యాబ్‌లు, దిశానిర్దేశ శిబిరాలు (మెంటర్‌షిప్ ప్రోగ్రామ్స్), నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్‌లు వంటి సృజనాత్మక కేంద్రీకృత పథకాలను అందుబాటులో తీసుకురానుంది.

ఈ సరికొత్త అధ్యాయానికి ప్రతీకగా, దక్షిణాది సంస్కృతీ, సాంప్రదాయాలను చాటే, ప్రాంతీయ వినోద భవిష్యత్తుకి బాటలు వేసే 25 కొత్త టైటిల్స్‌తో కూడిన జియోహాట్‌స్టార్ బ్లాక్‌బస్టర్ సౌత్ లైనప్‌ను గౌరవ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో తమిళనాడు సృజనాత్మక భవిష్యత్తు, తదుపరి కార్యాచరణ రూపకల్పన, ఈ ఒప్పందం ఉద్దేశ్యాల గురించి గౌరవ ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇలా అన్నారు: "జియోహాట్‌స్టార్‌తో భాగస్వామ్యం చాలా సంతోషంగా ఉంది. తమిళనాడు అన్ని దక్షిణాది రాష్ట్రాలకి కేంద్రంగా ఉంది. తెలుగు, కన్నడ, మలయాళం సినిమా ఇక్కడే పుట్టాయి. దక్షిణాది రాష్ట్ర కళాకారులకు ఇది నిలయం కావడం గొప్ప విషయం. తమిళ చరిత్రలో కళలు, సాహిత్యం ప్రత్యేకమైనవి. కళ మార్పు తీసుకురాగలదు, సినిమా ప్రజలను ఎడ్యుకేట్ చేయగలదు. తమిళ రచయితలు కథలను సామాజిక మార్పుకి ఆయుధంగా మార్చారు. అన్నాదురై, కలైంజర్ కరుణానిధి సంభాషణలు ప్రేక్షకులని అలరించడమే కాదు, గొప్ప స్ఫూర్తిని ఇచ్చాయి. మార్పుకి శ్రీకారం చుట్టాయి. సామాజిక మార్పులకు కారణమయ్యే కథల చరిత్ర మనకు ఉంది. దక్షిణ భారతదేశ సహకారం భారతీయ సినిమాకు కొత్త ప్రమాణాలను సృష్టించింది. కథలు చెప్పే విషయంలో కంటెంట్ ముఖ్యం. కంటెంట్ బాగుంటే చాలు, భాష, ప్రాంతం దాటి అన్ని భాషల వారిని అలరిస్తాయి. కథను ఎలా చెప్పాలి, ఎలా ప్రజలకి చేరువ చేయాలి అనేదానికి కమల్ సార్ గొప్ప స్ఫూర్తి, ఉదాహరణ. సినిమాలో ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. 2012 లోనే కమల్ సార్ డైరెక్ట్ ఇంటికి సినిమాని విడుదల చేశారు. ఆ దిశగా జియో హాట్ స్టార్ అమలుచేస్తున్న ఈ ప్రాజెక్టుని స్వాగతిస్తున్నాను. ఈ భాగస్వామ్య ఒప్పందంతో యువ కళాకారులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా శిక్షణ ఇవ్వడానికి దోహదపడుతుంది. అలాగే క్రియేటివ్ లాబ్ లు ఏర్పాటవుతాయి. చెన్నై గ్లోబల్ ఫిలిం సిటీగా రూపాంతరం చెందుతుంది. రాబోయే 5 ఏళ్ళలో జియో హాట్ స్టార్ దక్షిణాది వినోద రంగంలో రూ. 12 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు. తద్వారా ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగాలు, పరోక్షంగా 15000 మందికి ఉపాధి లభిస్తుంది. ఈ భాగస్వామ్యంతో సినిమా ద్వారా బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది."

జియోస్టార్ రాబూఆ బిజినెస్ ఉ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ హెడ్ సుశాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ: "జియోహాట్‌స్టార్ ఒక కలగా ప్రారంభమైంది. రేపటి వినోద భవిష్యత్తును నిర్మించడానికి, మన దేశం యొక్క గొప్ప చరిత్రను, కథలను మరింత విస్తృతంగా అందించడానికి, అత్యాధునిక సాంకేతికత ఆధారితమైన మరియు ప్రతిచోటా భారతీయ వినోదానికి గమ్యస్థానంగా మారింది. క్రీడలు మరియు వినోద కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలతో ఒక సంవత్సరం కంటే తక్కువ సమయంలోనే మేము సాధించిన పురోగతి పట్ల సంతోషిస్తున్నాము. జియోహాట్‌స్టార్‌ను యావత్ భారతదేశానికి స్పష్టమైన ఎంపికగా స్థాపించాము. దక్షిణ భారత అద్భుతమైన కథా వీక్షణ వారసత్వం, భారతదేశ కథా సంస్కృతికి అనుగుణంగా, ప్రతి వీక్షకుడి అభిరుచులు, అంచనాలకు అనుగుణంగా వైవిధ్యం, ప్రాప్యత, వీక్షణ అనుభవాలను అందిస్తూ గొప్ప, ప్రామాణికమైన కథనాలను ప్రోత్సహించడానికి మేము కృషి చెస్తున్నాము."

దక్షిణాది సృజనాత్మక ప్రణాళికల గురించి, జియోస్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ (సౌత్) హెడ్ కృష్ణన్ కుట్టి స్పందిస్తూ: "దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ సృజనాత్మక శక్తి కేంద్రంగా ఉంది. భారతీయ కథ చెప్పే తదుపరి యుగాన్ని నిర్వచించే దిశగా సేవలు అందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాం. ఇక్కడ ఉద్భవించిన కథలు ధైర్యసాహసాలతో కూడి ఉంటాయి, సృష్టికర్తలు నిర్భీతితో కథా సృష్టి చేశారు. ఇక దక్షిణాది ప్రేక్షకులు దేశంలో ఎక్కడా లేని విధంగా వినోద రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. వారి అభిరుచికి తగ్గట్టుగా ప్రతిభ, మౌలిక సదుపాయాలు, కొత్త కథా ధోరణులను అర్థవంతమైన, దీర్ఘకాలిక పెట్టుబడులతో ఈ వ్యవస్థను ఉత్తేజపరచడం మా నిబద్ధత. గత పది నెలల్లో, 500 మందికి పైగా సృష్టికర్తలు, దర్శకులు, షోరన్నర్లు జియో హాట్ స్టార్ కుటుంబంలో భాగమయ్యారు. దక్షిణాదిలోని ప్రతి సృష్టికర్త పెద్ద కలలు కనాలని, వాటికి ఒక రూపం ఇవ్వాలని, ఆ కథలను గతంలో కంటే మరింత ముందుకు తీసుకెళ్లాలని మేము కోరుకుంటున్నాము. సౌత్ అన్‌బౌండ్ దక్షినాది సృజనాత్మక శక్తిని పెంపొందించడం మరియు ఈ కథలను వీలైనంత ఎక్కువ మందికి అందించేలా చేయడంలో వాగ్దానం చేస్తున్నాము."

ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవనీయ పార్లమెంటు సభ్యుడు పద్మభూషణ్ శ్రీ కమల్ హాసన్ మాట్లాడుతూ, "ఉయిరే ఉరవే తమిళే వణక్కం! ఈరోజు ఇంత భారీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. అతిథులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. మిత్రులు మోహన్ లాల్, నాగార్జున, విజయ సేతుపతి.. అందరికీ స్వాగతం పలుకుతున్నాను. వినోద రంగంలో తొలిసారిగా ప్రేక్షకులే ఫ్లాట్ ఫాంగా మారుతున్న రోజులివి. కథలు తెరకి మాత్రమే పరిమితం కాకూడదు. ప్రజలు, ప్రేక్షకులతో కథలు ప్రయాణం చేయాలి., మన మూలాలతో కూడిన కథలని అందరికీ అందించేందుకు కృషి చేయాలి. మదురై అయినా, మలప్పురం అయినా, మచిలీపట్నం అయినా.. ఇకపై అక్కడి కథలు రీజినల్ సినిమా కాదు. అవన్నీ నేషనల్ ట్రెజర్. ఒక మారుమూల ప్రాంతం మూల కథతో వచ్చిన 'కాంతారా' దేశం మొత్తాన్ని ఒక ఊపు ఊపింది. మలయాళంలో 'దృశ్యం' కథనాన్ని మర్చిపోగలమా? తెలుగులో 'బాహుబలి', 'పుష్ప' ప్రతి ఒక్కరినీ, విదేశీయులను కూడా ఎంతగానో అలరించాయి. ఈ విజయాలకి కారణం సింపుల్.. కథలు మన మట్టిలో నుండి పుట్టడమే. కథలు చెప్పడం ప్రతిభతో ఆగిపోకూడదు. ఈ కథలని అత్యధిక మందికి చేరువ చేయడానికి సరైన నాయకత్వం అవసరం. ఈ విషయంలో జియో హాట్ స్టార్ట్ కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నాను. వారు దక్షిణాదిని ఒక మార్కెట్ గా కాకుండా, క్రియేటివ్ గ్రావిటీగా చూడడం హర్షించదగ్గ విషయం. ఇక తమిళనాడు సమాచార, సాంకేతికత విభాగంలో ఉదయనిధి స్టాలిన్ గొప్ప పథకాలను అమలు చేస్తున్నారు. మీడియా స్టడీ ప్రోగ్రామ్స్, ఆనిమేషన్, వీఎఫ్ఎక్స్ రంగంలో స్ట్రక్చర్ ట్రైనింగ్ అందించాలి. ప్రపంచ సినిమా ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోంది. మన భారతీయ మూలాలతో కూడిన కథలను ప్రపంచానికి అందించడానికి ఇది సరైన సమయం. యువతకు నేను చెప్పేది ఏమిటంటే, ప్రపంచ సినిమాలో తమిళ కళాకారులు సత్తా చాటాలని కోరుకుంటున్నాను."

ఇక జియో హాట్ స్టార్ దక్షినాదిలోని అత్యంత వైవిధ్యమైన కంటెంట్ పోర్ట్‌ఫోలియోలలో ఒకదాన్ని ఒరిజినల్స్, ఫ్రాంచైజీలు, సినిమాలు మరియు స్క్రిప్ట్ చేయని ఫార్మాట్‌లలో ప్రదర్శిస్తుంది. ఈ లైనప్‌లో కేరళ క్రైమ్ ఫైల్స్ రా3, సేవ్ ది టైగర్స్ రా3, హార్ట్‌బీట్ రా3 మరియు గుడ్ వైఫ్ రా2 వంటి బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీలు తిరిగి రావడం, దీర్ఘకాలంగా కథ చెప్పే డిమాండ్‌ను పునరుద్ధాటిస్తుంది. ఈ పాపులర్ సిరీస్ తో పాటు, జియోహాట్‌స్టార్ కొత్త ఒరిజినల్స్ 'కజిన్స్ అండ్ కళ్యాణమ్స్', 'మూడు లాంతర్లు', 'ఒఃచి – లవ్ బియాండ్ వికెట్', 'రిసార్ట్', సీక్రెట్ స్టోరీస్ : 'రోస్లిన్', 'లింగం' మరియు 'విక్రమ్ ఆన్ డ్యూటీ' వంటివి ఉన్నాయి.

జియోహాట్‌స్టార్ ప్రీమియం ఒరిజినల్ కేటలాగ్‌ను విస్తరించడంతో పాటు, విమర్శకుల ప్రశంసలు పొందిన హిందీ సిరీస్ 'ఆర్య'ను ప్రాంతీయ భాషలోకి అనువదించి 'విశాఖ' పేరుతో పరిచయం చేస్తోంది. అలాగే విజయ్ సేతుపతి నటించిన 'కాట్టాన్', నివిన్ పౌలీ నటించిన 'ఫార్మా' వంటి బోల్డ్ న్యూ ప్రొడక్షన్స్ కూడా అందిస్తోంది. 'లక్కీ ది సూపర్‌స్టార్', 'కెనత్త కానోమ్' వంటి కొత్త తరహా సినిమాలను కూడా జియో హాట్ స్టార్ అందిస్తోంది.

తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడలలో బిగ్ బాస్ సాధించిన అసమాన ప్రేక్షకాదరణతో.. జియోహాట్‌స్టార్ మరిన్ని రియాల్టీ షోలను అందించబోతుంది. కామెడీ కుక్స్, మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్, సెకండ్ లవ్ వంటి సాంస్కృతిక, ఆధునిక ధోరణులతో వినూత్నమైన ఫార్మాట్‌లతో రియాలిటీ పోర్ట్‌ఫోలియోను విస్తరించడం ద్వారా దక్షిణాది ప్రేక్షకులతో మరింత భిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ఇక ల్యాండ్ మార్క్ ప్రసారంగా, తెలుగులో 'రోడీస్' షోను పరిచయం చేస్తున్నారు. భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ అడ్వెంచర్ ఫార్మాట్‌లలో ఒకటైన ఈ షో నాన్-ఫిక్షన్ విభాగంలో దక్షిణాది ప్రేక్షకులని విశేషంగా అలరిస్తుందని జియోహాట్‌స్టార్ బలంగా విశ్వసిస్తోంది.

దక్షిణాది ప్రఖ్యాత సినీ తారలు రాకతో ఈ కార్యక్రమం మరింత శోభను సంతరించుకుంది. కమల్ హాసన్, మోహన్‌లాల్, నందమూరి బాలకృష్ణ, నాగార్జున, ధనుష్, విజయ్ సేతుపతి, శివకార్తికేయన్, నివిన్ పౌలీ, ఐశ్వర్య రాజేష్, కాజల్ అగర్వాల్, మీనా, ప్రియమణి, కాజల్ అగర్వాల్, నయనతార, సమంత, నిత్యా మీనన్, అజు వర్గీస్, లాల్, నీనా గుప్తా, వర్ధమాన కళాకారులు దీపా బాలు, అనుమోల్, చారుకేష్, కవిన్, అర్జున్ రాధాకృష్ణన్, గురు లక్ష్మణ్, స్నేహ మణిమేగలై, దర్శకులు జీతు జోసెఫ్, అహమ్మద్ ఖబీర్ తదితరులతో పాటు బనిజయ్ గ్రూప్, వికటన్, ఆఖి ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, ఆర్కా మీడియా, నావీ ప్రొడక్షన్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదోని జిల్లాగా ప్రకటించినవరకు అందరూ సహకరించాలి

## ర్యాలీ లో కూటమి నాయకులు వైసిపి నాయకులు స్వచ్ఛంద సంస్థలు

కౌతాళ ఆదోని జిల్లాగా ప్రకటించేంతవరకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లాగా ప్రకటిస్తే ఎన్నో గ్రామలు అభివృద్ధి చెందుతాయని కూటమి నాయకులు వైసిపి నాయకులు జగద్గురు ఖాదర్ లింగా స్వామి ధర్మకర్త మున్న భాష రైతు సంఘం నాయకులు ర్యాలీలో పేర్కొన్నారు. కౌతాళం మండల జాయింట్ యాక్షన్ కమిటీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని కమిటీ కన్వీనర్ మారుతి మోహన్, ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు శేశిరెడ్డి, సర్పంచ్ పాల్ దినకర్, రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జగదీష్, గోల్డ్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణాచారిలు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఈరన్న కట్ట దగ్గర నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నాయకులు ప్రతిభ హై స్కూల్, జె కె ఎల్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం ఉందని.ప్రతి ఒక్కరు జిల్లా కోసం పోరాడాలని జిల్లా అయితే ఎన్నో పరిశ్రమలు, సంస్థలు అభివృద్ధికి నాంది పలుకుతాయని జిల్లా అయితే మనకు 28 కిలోమీటర్ల లోపు అనుకూలంగా ఉంటుందని ఎన్నో పనులు సౌకర్యంగా సాగుతాయని తెలిపారు. ఆదోని సెకండ్ బాంబే అన్నారు గానీ అభివృద్ధికి తూట్లు పడుతున్నాయని భారీగా వెనకబడిన ప్రదేశంగా నిలిచిపోయిందని ప్రతి ఒక్కరూ సహకరించి పోరాడి జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ఈ ర్యాలీకి వ్యాపారస్తులు అన్ని పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతి యువకులు విద్యార్థి సంఘాలు,అందరూ తమ వంతుగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలతలు

## శాస్త్రవేత్త తిరుపతి రెడ్డి

బద్వేలు ఆయిల్ పామ్ ఆయిల్ సాగు విస్తరణకు అనుకూలతలు , ప్రతికూలతలపైన అధ్యయనం చేయుటకు జాతీయ ఆయిల్ పామ్ పరిశోదన సస్థానం, పెదవేగి ఏలూరు జిల్లా నుండి వచ్చిన శాస్త్రవేత్త తిరుపతి రెడ్డి అట్లూరు, బద్వేల్, బి. కోడూర్ , కలసపాడు మండలాల్లో మంగళవారం పర్యటించి, రైతులతో చర్చించారు. బి కోడూర్ మండలం మెకావారిపల్లె రైతు సేవ కేంద్రం, కలసపాడు మండలం లోని మహానందిపల్లె రైతుసేవా కేంద్రం లో స్థానిక ఉద్యనాధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రైతులతో చర్చించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట అనేది ఏకరాలో అధిక నూనె దిగుబడిని ఇచ్చే ఒక బాహువార్షిక పంట. నూనెల దిగుమతి భారం తగ్గించుకొనుటకు రైతుల ఆదాయం పెంచుటకి కేంద్ర ప్రభుత్వం చే సాగును ప్రోత్సహించ బడుతున్నది. దీని సాగు విస్తరణ అనేది వాతావరణ పరిస్తితి అంటే గాలిలో వుండే తేమ శాతం, సరాసరి కురిచే వర్షపాత వివరాలు, ఉష్ణోగ్రత , నేల స్వభావం , నీటి లభ్యత, ప్రస్తుతం వుండే నీటివనరులు వంటి అంశాలపైన ఆదారపడి వుంటుంది. ఈ వివరాలను రైతులని అడిగి తెలుసుకోవాడమే కాకుండా సంబంధిత వివరాలతో కూడిన డాటాను సంబధిత అడికారులనుండి తీసుకోవడం జరిదినది.ఈ పంట బెట్టను తట్టుకోలేదు. బెట్ట పరిస్తుతులలో దిగుబడి పైన ప్రభావం పడుతుంది.సంవత్సరం పొడవునా నీరు ఇవ్వగలిన, నీరు నిల్వ వుండని , అదిక సేంద్రీయ కర్బనం వుండే నెలలు సాగు కి అనుకూలం అని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందె ఆర్థిక సాంకేతిక ప్రోత్సాహకాలు, ,మార్కెటింగ్ వంటి విషయాలను వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బద్వేల్ ఉద్యానధికారి జయ భారత్ రెడ్డి,సంబడిత రైతు సేవ కేంద్ర సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

# దీపక్ రెడ్డి అత్యుత్సాహం తలంటిన అధిష్టానం

అనంతపురం, డిసెంబర్ 10,జేసీ ప్రభాకర్ రెడ్డి అల్లుడు, టీడీపీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్ రెడ్డికి నోటి దూల ఎక్కువ. అందులోనూ ఆయన పార్టీలో మరింత పట్టు సంపాదించాలనుకున్నారేమో. చినబాబును లోకేశ్ ను ప్రసన్నం చేసుకోవాలన్న తపనతో అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే చివరకు దీపక్ రెడ్డికి పార్టీ నాయకత్వం తలంటాల్సి వచ్చింది. దీపక్ రెడ్డి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా కూడా ఉన్నారు. 2021లో అనంతపురం స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా టీడీపీ తరుపున ఎన్నికయ్యారు. దీపక్ రెడ్డి ఇంకా తన రాజకీయ భవిష్యత్ మెండుగా ఉండాలని భావించినట్లుంది. అందుకే జాతీయ మీడియాలో నారా లోకేశ్ ను ఒక రేంజ్ లో పొగిడేందుకు ప్రయత్నించి నవ్వుల పాలవ్వడమే కాకుండా నాయకత్వం ఆగ్రహానికి కూడా గురయ్యారు.ఒక జాతీయ మీడియా ఛానెల్ లో ఆయన ఇండిగో సంక్షోభం గురించి మాట్లాడుతూ అనవసరంగా నారా లోకేశ్ ప్రస్తావన తెచ్చారు. అర్ణబ్ గోస్వామి అడగక ముందే లోకేశ్ అంతా ఇండిగో సంక్షోభాన్ని మానటరింగ్ చేస్తున్నారంటూ గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారు. అది వికటించింది. అసలు నారా లోకేశ్ ఇండిగో సంక్షోభం గురించి పట్టించుకోలేదు. అది ఆయన పని కూడా కాదు. లోకేశ్ అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లిపోయారు. కానీ దీపక్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి నారా లోకేశ్ వార్ రూమ్ నుంచి ఇండిగో సంక్షోభం నుంచి బయటపడేయటానికి ప్రయత్నించారని అనడంతో అర్ణబ్ గోస్వామి దుమ్ము దులిపేశాడు. లోకేశ్ కు, టీడీపీకి సివిల్ ఏవియేషన్ తో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.ఇక ఈ క్లిప్పింగ్ లను పట్టుకుని వైసీపీ నేతలు ఒక ఆటాడుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా రంగంలోకి దిగారు. ఇండిగో సంక్షోభం కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుందని చంద్రబాబు తెలిపారు. ఇండిగో ప్రమాణాలను పాటించలేదని, అందువల్లనే ప్రయాణికులకు అసౌకర్యం కలిగిందని చంద్రబాబు తెలిపారు. తమకు దానితో సంబంధం లేదని తేల్చి చెప్పి నష్ట నివారణ చర్యలు చంద్రబాబు స్వయంగా చేపట్టారు. ఇండిగో సంక్షోభం అంతర్గత విషయమని చంద్రబాబు తేల్చిచెప్పారు. జాతీయ మీడియాలో పార్టీతో పాటు లోకేశ్ పై కూడా విమర్శలు పెద్దయెత్తున రావడంతో దీపక్ రెడ్డికి గట్టిగానే అక్షింతలు పడ్డాయని తెలిసింది. తెలిసి, తెలయకుండా జాతీయ మీడియా ఎదుట మాట్లాడవద్దని, పార్టీ పరువును తీయవద్దంటూ పార్టీ అగ్రనేతలు క్లాస్ పీకినట్లు సమాచారం

# ఇంకా పదవెప్పుడు

విజయవాడ, డిసెంబర్ 10, మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి ఖీ. కృష్ణయ్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష్ణం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంతృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి కి పంపారు.ఏపీ క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది. మరి త్వరలో జరుగబోతోందిఅని ప్రచారం లో ఉన్న మంత్రి మండలి పునర్వవస్థీకరణ లో అన్నా నాగబాబు కి మంత్రి పదవి లభిస్తుందా లేదా అన్నది ఏపీ పాలిటిక్స్ లో ఆసక్తి కర చర్చ లా మారింది.

# నో హెల్మెట్, నో పెట్రోల్

తిరుపతి, డిసెంబర్ 10,తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు డిసెంబర్ 15 నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్?నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ఈ మరణాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు.వాహనదారుడు, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు సరిగ్గా ధరిస్తే ఇలాంటి మరణాలలో 40 శాతం నివారించవచ్చని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు కుటుంబంపై మానసికంగానే కాకుండా ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తాయన్నారు. దీనికి సంబంధించి, తిరుపతి జిల్లా పోలీసులు జిల్లా అంతటా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. ఇవి డిసెంబర్ 15 వరకు కొనసాగుతాయి.ప్రజలు ఈ నియమాన్ని అర్థం చేసుకోవడానికి, పాటించడానికి మేం తగినంత సమయం ఇస్తున్నాం. రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి. డిసెంబర్ 15 తర్వాత, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని ఎస్పీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల యజమానులకు ఈ అమలు ప్రణాళిక గురించి ఇప్పటికే సమాచారం అందించారు తిరుపతి పోలీసులు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని, ఈ మేరకు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఏపీలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. నవంబర్ 5వ తేదీ దాకా సగటున రోజుకు 50 ప్రమాదాలు జరగ్గా.. అందులో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. 53 మంది వరకు క్షతగాత్రులు అవుతున్నారు. వాహనాలు అతివేగంగా వెళ్లడం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో అధిక ప్రమాదాలు ఉన్నాయి. క్లిష్టమైన జిల్లాలుగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ గుర్తించింది.మరోవైపు ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో సుమారు 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 200 మందిలోపు మరణాలు, జరిగిన జిల్లాల లిస్టులో విజయనగరం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి.

## గోనె సంచెలు ఏవీ...

గుంటూరు, డిసెంబర్ 10, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన శాఖలో జరిగే విషయాలను పట్టించుకోవడం లేదు. రైతులు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు గోనెసంచీలు లేక అవస్థలు పడుతున్నారు. వరికి గిట్టుబాటు ధర లభించడం లేదని వాపోతున్నారు. గత ప్రభుత్వం పై విమర్శలు చేయడం మాని నాదెండ్ల మనోహర్ రైతుల గోడును పట్టించుకోవాలని కోరుతున్నారు. దిగుబడి తగ్గడమే కాకుండా, ఖర్చు ఎక్కువయి.. గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు అమ్ముకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వరికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎకరాకు నలభై నుంచి యాభై బస్తాలు పండాల్సిన వరి, ఈ ఏడాది ఇరవై నుంచి ఇరవై ఐదు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు వాపోతున్నారు.ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకోలేదు. టోకెన్లు ఇంత వరకూ జారీ కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. తేమ ఎక్కువగా ఉందని అధికారులు కొనుగోలుకు తిరస్కరిస్తున్నారు. గోనె సంచిలు కూడా తమకు అందడం లేదని రైతులు చెబుతున్నారు. 48 గంటల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినప్పటికి ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవలేదు. దీంతో కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిల్లర్లు సిండికేట్ అయి రైతులను దోచుకుంటున్నారని అన్నదాతలు ఆవేశంగా చెబుతున్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఈ వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేమ 16 శాతం ఉంటేనే కొనుగోలు చేస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు షరతులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కృష్ణా జిల్లాలోనే ఈ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గత ఏడాది 2,500 నుంచి 2,700 క్వింటాల్ కు పలికిన ధర ఈ ఏడాది పదిహేను వందల నుంచి పదిహేడు వందల రూపాయలకు పడిపోయిందని రైతులు చెబుతున్నారు. గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు గోదాముల్లో ధాన్యాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మోంథా, దిత్వా తుపాను దెబ్బకు తీవ్రంగా నష్టపోయిన రైతులు, ఎకరాకు పదివేల రూపాయల వరకూ నష్ట పోవాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. అప్పులు ఇచ్చిన వాళ్లు తమ మీద పడి వడ్డీతో పాటు కట్టాలని హుకుం జారీ చేస్తున్నారన్నారు. నాదెండ్ల మనోహర్ ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఒంటిమిట్ట రామాలయానికి మహర్ధశ

కడప, డిసెంబర్ 10, పురాతన ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే 50 ఏళ్లకు సరిపడేలా పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించనుంది. ఈ మేరకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు.ఇదే అంశంపై టీటీడీ ఈవో సింఘాల్ అధికారులతో తాజాగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ?. వచ్చే 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఆరోజు నాటికి భక్తులు రోజుకు ఎంత మంది రావొచ్చు?? ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి, భక్తులకు సరిపడేలా మౌళిక సదుపాయాలు, వసతి, రవాణా, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా, ఆధ్యాత్మికత, మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట, పుష్కరిణి, నక్షత్ర వనాలు, గార్డెనింగ్, పచ్చదనం, ఆధ్యాత్మిక చిహ్నాలు, శ్రీ కోదండరామ స్వామి ప్రాశస్త్యం నవతరానికి అందించేలా మ్యూజియమ్, ఉద్యానవనాలు ఏర్పాటవుతాయి. సాంకేతికతను జోడించి డిజిటల్ స్క్రీన్స్ హనుమంతుడి సేవా నిరతి, సాంస్కృతిక కళామందిరం, లైటింగ్, తోరణాలు, చెరువులో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, నాలుగు మాడ వీధుల అభివృద్ధి, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారుమాస్టర్ ప్లాన్ రూపకల్పనలో టీటీడీ విజిలెన్స్, అటవీశాఖ, అన్నదానం, గార్డెనింగ్, ఎలక్ట్రికల్ తదితర శాఖల అధికారులను భాగస్వామ్యం చేసి ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ డా. అనిల్ కుమార్ మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# పెమ్మసాని కొత్త రికార్డ్

గుంటూరు, డిసెంబర్ 10, జూన్‌లో మోడీ 3.0 ప్రభుత్వంలోని కొత్త మంత్రుల్లో ఆస్తుల పరంగా అతి ధనవంతుడిగా నిలిచిన వ్యక్తి గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అనే సంగతి తెలిసిందే. ఆయన వెల్లడించిన రూ.5,705 కోట్ల ఆస్తులు అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పెమ్మసాని మరో విశిష్ట రికార్డు సొంతం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 25 మంది ఎంపీల పనితీరును పరిశీలించిన ఒక తాజా సర్వేలో పెమ్మసాని 8.9 స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొత్తగా ఎన్నికైన ఎంపీగా, తొలి పదవీకాలంలోనే కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇంత మంచి పనితీరు ప్రదర్శించడం ఆశ్చర్యంగా భావిస్తున్నారు.బుర్రిపాలెం లో జన్మించిన పెమ్మసాని ఉస్మానియా యూనివర్సిటీ లో వైద్య విద్య పూర్తిచేసుకుని అమెరికాకు వెళ్లారు. అక్కడ 'యూ వరల్డ్' అనే అంతర్జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థను స్థాపించి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు మార్గదర్శకుడయ్యారు. 2024 సాధారణ ఎన్నికల సమయంలో అమెరికాలోని స్థిరమైన కెరీర్‌ను విడిచి భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం.గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన 3,44,695 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి కొత్త రికార్డు సృష్టించారు. రాజకీయాల్లో కొత్త అయినప్పటికీ ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్లమెంటరీ బాధ్యతలు ? ఇవన్నిట్లోనూ ఆయన చూపుతున్న నిబద్ధతే ఈ రికార్డు సాధించే కారణమని విశ్లేషకుల అభిప్రాయం.ఇక అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు ఎంపీ పరిధిలో ఉండటం వల్ల అక్కడి రైతులకు బలమైన మద్దతు అవసరం. ఈ నేపథ్యంలో పెమ్మసాని తరచూ స్థానిక రైతులతో సమావేశమై, వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. తన ప్రాంత ప్రజల పట్ల ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా వ్యవహరించడం ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది.అదనంగా, పార్లమెంట్ తొలి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు మొత్తం 1,576 ప్రశ్నలను లేవనెత్తగా, అందులో 1,081 ప్రశ్నలు టీడీపీ ఎంపీల నుంచే రావడం గమనార్హం. సగటున ప్రతి టీడీపీ ఎంపీ 77.2 ప్రశ్నలు అడగడం, జాతీయ సగటు 46.8 కంటే చాలా ఎక్కువ.

ఈ సంఖ్యలు తమ పనితీరుతో టీడీపీ ఎంపీలు ఎంత చురుకుగా ఉన్నారనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఈ సమష్టి కృషిలో పెమ్మసాని చంద్రశేఖర్ ముందంజలో నిలవడం సహజమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాసేవను రాజకీయాల కంటే ముందుగా పెట్టే నాయకత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టిందనే విషయం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మంగళవారం రాత్రి జిల్లా సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో వెల్దండ మండల పరిధిలో గల కోట్రా లీ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. తరువాత చెక్పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతీ వాహనం మరియు వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన రవాణా జరగకుండా చెక్పోస్ట్ నందు డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.

# సిటీలో 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్లు'

హైదరాబాద్, డిసెంబర్ 10, హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 'విజన్-2047'తో దూసుకుపోతోంది. మెరుగైన రవాణా, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణ, పౌర సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి అంశాలపై దృష్టి సారించారు. మూసీ నదిని సుందరీకరించి 24 గంటల తాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. హైదరాబాద్‌ను ఆవిష్కరణలకు, పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజన్-2047 పేరుతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలపడానికి బృహత్తర ప్రణాళికను రూపొందించింది. దేశంలోనే కాదు, ప్రపంచంలోని పది అగ్రగామి ఆవిష్కరణలకు, పెట్టుబడులకు, అత్యుత్తమ జీవన ప్రమాణాలకు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్నది విజన్ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యం. కోర్ అర్బన్ రీజియన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ విజన్ ప్రధానంగా మొబిలిటీ, పారిశ్రామిక అభివృద్ధి, వారసత్వ సంపద, పౌర సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు కీలక స్తంభాలపై ఆధారపడి ఉంది.నగర భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో సమీకృత రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం కామన్ మొబిలిటీ కార్డును అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేకాక, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రత్యేక మార్గాల్లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బీఆర్‌టీఎస్) ను ఏర్పాటు చేయనున్నారు. ప్రజారవాణాను ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించడం ద్వారా శివారు ప్రాంతాల ప్రజలకు సౌలభ్యం కల్పించనున్నారు. ముఖ్యంగా, రవాణా ఆధారిత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజారవాణా మార్గాల నుంచి కేవలం 15 నిమిషాల్లో చేరుకునే దూరంలో నిర్మించే కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, నివాసాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది.నగరంలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి 1,000 కి.మీ. వాకింగ్, సైక్లింగ్ కారిడార్లు, పాదచారుల కోసం అంతరాయాలు లేని పాదబాటలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, స్కైవాక్‌లను నిర్మించనున్నారు. నగరవ్యాప్తంగా 1500 కి.మీ. మేర 'పీపుల్ ఫస్ట్ కారిడార్ల'ను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ రద్దీ లేని, సురక్షితమైన వీధులను డిజైన్ చేయనున్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న పారిశ్రామిక భూములను బహుళ వినియోగానికి అనువుగా అభివృద్ధి చేయడానికి బ్లౌన్‌ఫీల్డ్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. పర్యాటక రంగ అభివృద్ధి లక్ష్యంగా వారసత్వ సంపద సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. పాతబస్తీకి యునెస్కో వరల్డ్ హెరిటేజ్ హోదా సాధించడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. 100 పార్కులను, ప్లాజాలను సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది, భారీ ఈవెంట్లకు వేదికలుగా మారుస్తారు. నైట్ ఎకానమీని పెంచడానికి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్స్, జలాశయాల వద్ద, ఐటీ కారిడార్లలో 24 గంటలు పనిచేసేలా హ్యాకర్స్ సెంటర్స్ 2.0 మరియు ఆధునిక మార్కెట్లను ఏర్పాటు చేయనున్నారు.పర్యావరణ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లూ-గ్రీన్ హైదరాబాద్- 2047 పేరుతో ప్రత్యేక ప్రణాళికను అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా మూసీ నదిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేపడతారు. పశ్చిమం నుంచి తూర్పు వరకు 35-40 కి.మీ. పొడవునా నడక మార్గాలు, వాటర్ ట్యాక్సీ డాక్స్, జెట్టీలు, వంతెనలు, వ్యూయింగ్ డెక్‌లతో సుందరీకరణ చేపట్టనున్నారు. 100 చెరువులను సుందరీకరించడంతో పాటు హుస్సేన్‌సాగర్ 2.0 ద్వారా దానిని మరింత అభివృద్ధి చేస్తారు. జలాశయాల వద్ద సైక్లింగ్, వాకింగ్ లూప్స్, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, రెయిన్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తారు. 1500 కి.మీ. అర్బన్ ఫారెస్ట్ బ్లాక్స్, స్ట్రీట్ కనోపీ, నడక మార్గాలు ఏర్పాటు చేయడం ద్వారా నగరంలో పచ్చదనాన్ని పెంచుతారు. ఈ విజన్‌లో అత్యంత ముఖ్యమైన అంశం ఏంటంటే, ప్రజలకు 24 గంటలూ తాగునీరు సరఫరా చేసే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది.

# ఇండిగోకు కేంద్రం షాక్...




ముంబై, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్) ఇటీవల 2 వేలకు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన సంక్షోభం దృష్ట్యా.. కేంద్రం ఇండిగో సంస్థకు భారీ షాక్ ఇచ్చింది. ఇండిగో సంస్థ 10 శాతం విమానాలను తగ్గించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రోజుకు 200 ఇండిగో విమానాలు నిలిచిపోనున్నాయి. అయినప్పటికీ.. అన్ని మార్గాల్లో తమ సర్వీసులను కొనసాగిస్తామని ఇండిగో ప్రకటించింది.దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో సంస్థకు సంబంధించి.. ఇటీవల నెలకొన్న సంక్షోభం ఇప్పుడిప్పుడే సద్దుమణిగిపోతోంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలను సాగించేందుకు.. అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇక వేలాది విమానాలు రద్దు కావడం వల్ల.. వేల మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడటం, కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల 2000కు పైగా విమానాలు రద్దు కావడంతో తలెత్తిన తీవ్ర సంక్షోభం వేళ.. కేంద్ర పౌరవిమానయాన శాఖ.. ఇండిగో సంస్థపై కొరఢా ఝుళిపించింది. ఇండిగో సంస్థ తమ మొత్తం కార్యకలాపాల్లో 10 శాతం తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది కొద్ది రోజులుగా ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో రద్దు కావడం, ఆలస్యం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి ప్రధానంగా సిబ్బంది రోస్టర్ నిర్వహణలో లోపాలు.. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలకు అనుగుణంగా.. ఇండిగో సంస్థ తమ షెడ్యూల్‌ను మార్చుకోకపోవడం కారణమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు.. స్వయంగా పార్లమెంటు వేదికగా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థ కార్యకలాపాలను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడానికి.. విమానాల రద్దులను తగ్గించడానికి ఈ 10 శాతం సర్వీసుల కోత అవసరమని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ భావించింది. అయితే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మాత్రం.. మొదట్లో 5 శాతం సర్వీసుల కోత విధించాలని నిర్ణయించగా.. తాజాగా విమానయాన మంత్రిత్వ శాఖ మాత్రం దాన్ని 10 శాతానికి పెంచింది.ఇండిగో సంస్థ.. రోజుకు దాదాపు 2200 విమానాలను నడుపుతుంది. తాజా 10 శాతం తగ్గింపు వల్ల.. 200కు పైగా విమానాలు రద్దు కానున్నాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలను పాటించాలని ఆదేశిస్తూ.. ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మంత్రిత్వ శాఖ కార్యాలయానికి పిలిపించారు.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశించిన 10 శాతం సర్వీసుల కోతకు తాము కట్టుబడి ఉన్నామని.. ఇండిగో సంస్థ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన చేసింది. ఈ 10 శాతం విమానాలు నడవకపోయినా.. ఇండిగో సంస్థ తన అన్ని గమ్యస్థానాలను మునుపటిలాగే కవర్ చేస్తుందని తెలిపింది.కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇండిగో సంస్థకు పలు ఆదేశాలు జారీ చేసింది. విమాన టికెట్ ధరలపై పరిమితిని పాటించడం.. విమాన ప్రయాణికుల సౌకర్యం కోసం చర్యలు తీసుకోవడం.. డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రభావితమైన విమానాలకు 100 శాతం రీఫండ్‌లు పూర్తి అయ్యాయని ఇండిగో ధృవీకరించింది. మిగిలిన రీఫండ్‌లు, లగేజీని అప్పగించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కఠినమైన సూచనలు జారీ చేశారు.ఈ విషయంలో దర్యాప్తు ప్రారంభించి విమానయాన సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో ప్రకటించారు. దర్యాప్తులో తేలిన విషయం ఆధారంగా ఇండిగో సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోవైపు.. ఈ సంక్షోభం నుంచి బయటపడడానికి తమ కార్యకలాపాలు ఇప్పుడు గాడిన పడుతున్నాయని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ అంతకుముందు ట్వీట్ చేసినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# కేటీఆర్ పాస్ , ఫెయిలా...



హైదరాబాద్, డిసెంబర్ 10, తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయింది. సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై అందరూ విశ్లేషిస్తారు. కానీ ప్రతిపక్ష పనితీరును కూడా విశ్లేషించాలి. తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఉంది. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసే అంత బలం సాధించుకుంది. మరి రెండేళ్లలో తన బలాన్ని ఉపయోగించి కాంగ్రెస్ ను ఇరుకున పెట్టగలిగిందా.. ప్రజాదరణను పెంచుకునే ప్రయత్నం చేసిందా అంటే దిక్కులు చూడాల్సిందే. కేసీఆర్ పూర్తిగా రెండేళ్లుగా ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన బాధ్యతను కేటీఆర్ తీసుకున్నారు. కానీ రేవంత్ కు సీఎం పదవి ఎలా కొత్తగా అనిపిస్తుందో..కేటీఆర్‌కు విపక్ష పదవి అలాగే అనిపిస్తోంది. ఆయన ఆన్ లైన్ నాయకుడు అయ్యారు. ఆఫ్ లైన్ లో మాత్రం ఇంకా తాను సమర్థుడినని నిరూపించుకోలేకపోయారు.రేవంత్ రెడ్డిని తన సమకాలికుడిగా చూసేందుకు కేసీఆర్ రెడీగా లేరు. అదే సమయంలో ఆయనకు ఆరోగ్యం కూడా సహకరించడం లేదని చెబుతున్నారు. అందుకే ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు. అయితే పార్టీలో సమస్యలు రాకుండా ప్రతిపక్ష నేతగా తానే వ్యవహరిస్తున్నారు. కానీ బాధ్యతలు మాత్రం కేటీఆర్ తీసుకున్నారు. పార్టీని నడుపుతూ.. ప్రభుత్వంపై పోరాటాన్ని చేయాల్సిన బాధ్యత తీసుకున్నారు. రెండేళ్లుగా ఆయన పోరాడుతూనే ఉన్నారు.కానీ కేసీఆర్ లాంటి నేత రోల్ తీసుకున్నప్పుడు మెప్పించాలంటే చాలా కష్టం. అదే జరుగుతోంది. ఆయన కేసీఆర్ ను మరిపించలేరు.. ప్రజలకు ప్రత్యామ్నాయ నేత అనే నమ్మకం కూడా కలిగించలేకపోతున్నారు. దానికి సాక్ష్యం.. రెండు అసెంబ్లీ స్థానాలను కోల్పోవడం.. లోక్ సభలో ప్రాతినిధ్యం సాధించలేకపోవడం.బీఆర్ఎస్ ఓడిపోయాక..కేటీఆర్ ఓ స్థిరనిర్ణయానికి వచ్చారు. తమకు యూట్యూబ్ చానళ్లు లేకే ఓడిపోయామని అన్నారు. ఆయన తప్పుగా ..లోపంగా భావించిన దాన్ని సరి చేసుకున్నారు. భారీ ఖర్చుతో యూట్యూబ్,సోషల్ మీడియా చానళ్లు రన్ చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వీరందరూ కలిసి ఇక ఏముంది బీఆర్ఎస్ గెలుచుడే అని ప్రచారం చేశారు. చివరికి ఏమయింది.. పాతిక వేల ఓట్ల తేడాతో బీఆర్ఎస్ ఓడిపోయింది.అది రియాలిటీ. సోషల్ మీడియాతోనే రాజకీయాలు చేస్తే.. తనను తాను మోసం చేసుకున్నట్లు అయింది. గ్రౌండ్ లో పరిస్థితిని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. మొత్తం రెండేళ్ల రాజకీయం అలాగే నడిచింది. తాము ఇంకా ప్రతిపక్ష పాత్రను పోషించతడం లేదని ఓ సందర్భంలో జగదీష్ రెడ్డి కూడా నేరుగానే చెప్పారు.రేవంత్ ?కేసీఆర్ ను ఓడించారు. ఆ విషయం గుర్తు పెట్టుకునే ఆయనకు కౌంటర్ రాజకీయాలు చేయాలి. అంతే కానీ తక్కువ అంచనా వేసి.. ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టి..తిట్టించేసి రాజకీయాలు చేస్తే మిస్ ఫైర్ అవుతాయి. సీఎంవోలో కోవర్టుల్ని పెట్టుకుని సమాచారం తెప్పించుకుంటే బండి నడిచిపోదు. రేవంత్ కింది ఎదిగిన రాజకీయ నేత. ఆయన జాక్ పాట్ కొట్టి రాలేదు. ప్రతి దశలోనూ కిందకు కొడితే..పైకి ఎదిగి వచ్చారు. కేటీఆర్ కు ఎప్పుడూ అలాంటి స్ట్రగుల్ రాలేదు. వస్తేనే నాయకత్వ లక్షణాలు బయటపడతాయి. అలాంటి అవకాశం ఇవ్వాలని కూడా రేవంత్ అనుకోవడంలేదు. అదే ఆయన తెలివి. కేటీఆర్ ఈ విషయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ రెండేళ్లలో ఆయన తన వ్యూహాల ప్రకారం రాజకీయాలు చేశానని అనుకుంటూ ఉండవచ్చు కానీ ఆయన చేసింది రేవంత్ రెడ్డి తరపున రాజకీయమేనని అనుకోవచ్చు.

# అన్నీ సేవలన్నీ గ్రేటర్ నుంచే

హైదరాబాద్, డిసెంబర్ 10, ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీలు అందించే అన్ని సేవలను శనివారం నుండి కార్పొరేషన్ చూసుకుంటుంది. ఇందులో భవన నిర్మాణ అనుమతులు, జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్స్‌తోపాటుగా మరిన్ని ఉన్నాయి. ధృవపత్రాలు, అనుమతులు, రసీదులలో జీహెచ్ఎంసీ లోగో ఉంటుంది.27 మున్సిపాలిటీలు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్ లోపల లేదా ఆనుకుని ఉన్నాయి. మున్సిపాలిటీలు కేటాయించిన జీహెచ్ఎంసీ సర్కిల్, జోన్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు ప్రాసెస్ అవుతున్నాయి. దరఖాస్తులను బిల్డ్ నౌ ద్వారా ప్రాసెస్ చేస్తున్నారు.గతంలో మున్సిపాలిటీలలో మూడు అంతస్తులు లేదా అంతకంటే తక్కువ నిర్మాణాలకు భవన అనుమతిని సంబంధిత మునిసిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేసేది. మూడు అంతస్తులకు పైగా నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతి ఇచ్చేది.శనివారం నుండి అన్ని భవన నిర్మాణ అనుమతులను జీహెచ్ఎంసీ మంజూరు చేయడం ప్రారంభించింది. ఎత్తైన నిర్మాణాలకు జీహెచ్ఎంసీ సర్కిల్ లేదా జోనల్ కార్యాలయాలు కాకుండా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం అనుమతి ఇస్తుందిఈ 27 మున్సిపాలిటీలలోని ఇతర సేవలను కూడా జీహెచ్ఎంసీ చూసుకుంటుంది. ఉదాహరణకు పోచారం మునిసిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న జనన ధృవీకరణ పత్రం జీహెచ్ఎంసీ పేరుతో వస్తుంది. 20 మునిసిపాలిటీల మున్సిపల్ కమిషనర్లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లుగా నియమించారు. కొత్త డిప్యూటీ కమిషనర్లు కూడా వారి సంబంధిత జోనల్ కమిషనర్లకు నివేదిస్తారు.జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీల్లో కమిషనర్ల ద్వారా 1000 చదరపు గజాల స్థలం వరకు రెసిడెన్షియల్ భవనానికి నాలుగు ఫ్లోర్లు, కమర్షియల్ బిల్డింగ్‌కు ఐదు ఫ్లోర్లు అనుమతులు జారీ అవుతున్నాయి. ఆపైన కావాలంటే హెచ్ఎండీఏ ద్వారా జారీ చేస్తున్నారు. జీహెచ్ఎంసీలో విలీనం కావడంతో వాటిని సర్కిళ్లుగా మార్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో అయితే సర్కిల్ స్థాయిలో నాలుగు ఫ్లోర్లు, జోనల్ స్థాయిలో ఐదు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఇవ్వడానికి అధికారాలు ఉన్నాయి. ఆ పైన నిర్మాణ అనుమతులను ప్రధాన కార్యాలయం స్థాయిలో ఇస్తున్నారు. బిల్డ్‌నౌలో అవసరమైన మార్పులు చేశారు. దీంతో నిర్మాణ అనుమతుల దరఖాస్తుల ప్రక్రియ ప్రాసెస్ అందులో ఉంటుంది. అయితే వచ్చే కొన్ని సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు.

# టీడీపీ వర్సెస్ రిపబ్లిక్..

ముంబై, డిసెంబర్ 10, (న్యూస్ పల్స్) దేశీయ ప్రైవేటు విమానయాన సంస్థ ఇండిగో వారం రోజులుగా విమానాలు నడపడం లేదు. షెడ్యూల్‌లో గందరగోళం కారణంగా.. విమానాలు నిలిచిపోయాయి. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. టికెట్ చార్జీల చెల్లింపు విషయంలోనూ జాప్యం చేస్తోంది. ఈ క్రమంలో ఇండిగో విమానాల సమస్యలు దేశవ్యాప్తంగా గందరగోళానికి దారితీసినప్పుడు టీడీపీ నాయకుడు దీపక్ రెడ్డి రిపబ్లిక్ టీవీ డిబేట్‌లో మంత్రి నారా లోకేష్ పేరు తెచ్చి విషయాన్ని సంక్లిష్టం చేశారు. ఏపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేని అంశంలో డిఫెన్సివ్ వాదనలు చేయడం పార్టీకి నష్టం కలిగించింది. అర్నబ్ గోస్వామి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా విషయాన్ని మలుపు తిప్పడం సమస్యను మరింత పెంచింది.టీడీపీ నేతలు అర్నబ్ జర్నలిజం, ఛానల్ నాణ్యతపై విమర్శలు మొదలుపెట్టి సోషల్ మీడియాలో బాయ్‌కాట్ పిలుపు ఇచ్చారు. గతంలో కష్టకాలంలో రిపబ్లిక్ టీవీ టీడీపీకి మద్దతుగా నిలిచి, చంద్రబాబు అరెస్టు సమయంలో లోకేష్‌కు జాతీయ మీడియాలో వేదిక కల్పించింది అర్నబ్ గోస్వామినే. తాజాగా రిపబ్లిక్ టీవీపై చర్చ పెట్టడం అర్నబ్‌కు కోపం తెప్పించింది.బాయ్‌కాట్ ప్రకటనకు అర్నబ్ కోపం వచ్చింది. దీంతో చంద్రబాబు, లోకేష్, కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడును నిలదీశారు. ఇండిగో సమస్యకు కేంద్ర విమానయాన శాఖ వైఫల్యమే కారణమని టీడీపీ భావిస్తున్నప్పటికీ, అర్నబ్ టాపిక్ మలుపు తిప్పి బీజేపీని కాపాడుతున్నారని విమర్శలు వచ్చాయి. లోకేష్ అమెరికాలో ఉండటం వల్ల స్పందన లేకపోవడం వివాదాన్ని మరింత పెంచింది.ఈ సంఘటన టీడీపీ నేతలు అనవసర విషయాల్లో తలదూర్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది. రిపబ్లిక్ టీవీ వంటి మీడియాతో సంబంధాలు గతంలో ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, స్వయం గోల్‌లు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయి. ప్రజలకు సమస్యలు తెలిసినప్పటికీ మీడియా పోరులు రాజకీయ లాభం ఇవ్వవు.

# తెలంగాణలో ఇలా

హైదరాబాద్, డిసెంబర్ 10, తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 16వ తేదీ దాకా చలి గాలులు వీస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు. రాబోయే 7 రోజుల్లో చలిగాలులకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ మధ్య చలిగాలులు ఎక్కువగా ఉంటాయన్నారు. తాజాగా ఉదయంపూట అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.సంగారెడ్డిలో 6.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అసిఫాబాద్ 6.6, ఆదిలాబాద్ 6.8, వికారాబాద్ 7.8, కామారెడ్డి 8.2, నిజామాబాద్ 8.4, మెదక్ 8.4, రంగారెడ్డి 8.4, సిద్దిపేట 8.9, నిర్మల్ 9.0, సిరిసిల్ల 9.2 ఉష్ణోగ్రతలు ఈ ఉదయం నమోదు అయ్యాయి.భాగ్యనగరంలోనూ చలి వణికిస్తోంది. శేరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 10.1, అల్వాల్ 10.6, బీహెచ్ఈఎల్ 10.6, ఆర్సీ పురం 12.2, నేరేడ్‌మెట్ 12.4, చందానగర్ 12.4, కంచన్‌భాగ్ 13.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.జనాలు విపరీతమైన చలి కారణంగా ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోతున్నారు. మంటలకు దగ్గరగా ఉంటున్నారు. ఏఎస్ఆర్ జిల్లాలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయంపూట ఎటు వెళ్లలేని పరిస్థితి. పొగమంచుతో దారులు సరిగా కనిపించడం లేదు. ఆదివారం జి మాడుగులలో 5.3 డిగ్రీల సెల్సియస్, ముంచింగిపుట్టులో 7.7 డిగ్రీలు, అరకు వ్యాలీలో 8.9, లంబసింగిలో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చింతపల్లె వద్ద 9.5 డిగ్రీలుగా నమోదైంది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం గడ్డకట్టే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. విశాఖ నగరంలో అత్యల్ప ఉష్ణోగ్రత 17.4 డిగ్రీలకు పడిపోవడంతో ప్రజలు చలిగా భావించారు. శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో ఆదివారం 15.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా తీరప్రాంతం, రాయలసీమ ప్రాంతాలలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గనున్నట్టుగా వాతావరణ శాఖ అంచనా వేసింది.దిత్వా తుపాను, వర్షపాతం కారణంగా నవంబర్‌లో పర్యాటకుల రాక తగ్గిందని ఏఎస్ఆర్ జిల్లాలోని స్థానికులు తెలిపారు. మళ్లీ పర్యాటక రాక పెరుగుతుందని భావిస్తున్నారు.అంతకుముందు నవంబర్ 19వ తేదీన చింతపల్లెలో ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 6.8 డిగ్రీలుగా నమోదైంది. జనవరి 8, 2023లో చింతపల్లెలో 1.5 డిగ్రీల సెల్సియస్‌ని తాకింది. ఉదయం వేళల్లో ప్రయాణికులు ఎటైనా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కప్పేస్తుంది. రహదారులు కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

## ఇటు నుంచి రెండు.. అటు నుంచి నాలుగు

హైదరాబాద్, డిసెంబర్ 10, కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు అనిపించుకుంటున్నారు. తమ పార్టీ అధినేత కుమార్తె అని కూడా బీఆర్ఎస్ నేతలు చూడటం లేదు. తమపై విమర్శలు చేసిన వెంటనే రియాక్ట్ అవుతున్నారు. బీఆర్ఎస్ లో ఉండగా వంగి వంగి నమస్కారాలు చేసిన వారే నేడు తిట్లదండకాన్ని అందుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ కు గురయిన తర్వాత కల్వకుంట్ల కవిత ప్రజా సమస్యలపై స్పందిస్తే బాగుంటుందని, కానీ కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన ఎమ్మెల్యేలు, మంత్రులపై తీవ్ర విమర్శలు చేస్తుంటే అది కేసీఆర్ పాలనపైనే పడినట్లు కాదా? అని గులాబీ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ జాగృతి పేరిట రాష్ట్రంలో పర్యటించవచ్చు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న ప్రజా సమస్యలను కూడా ఆమె ప్రస్తావించవచ్చు.కానీ బీఆర్ఎస్ నేతలపై ఆమె విమర్శలు చేయడం ఇప్పుడు పార్టీకి ఇబ్బందికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కల్వకుంట్ల కవిత చేస్తున్న విమర్శలు బీఆర్ఎస్ కు రాజకీయంగా ఇబ్బందికరంగా మారుతున్నాయి. అందుకే ప్రతి దాడి చేస్తున్నారు. కవిత రెండు విమర్శలు చేస్తే బీఆర్ఎస్ నేతలు మాత్రం తగ్గకుండా పూర్తి స్థాయిలో కవితను కార్నర్ చేస్తుండటంతో గులాబీ పార్టీ అభిమానులు లోపల బాధపడుతున్నారు. అదే సమయంలో కవిత కూడా సంయమనం పాటించాలని కోరుతున్నారు. ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై విమర్శలు కల్వకుంట్ల కవిత చేయడంతో ఆయన లిక్కర్ రాణి అంటూ వ్యాఖ్యానించారు.తాజాగా కూకట్ పల్లిలో తిరుగుతూ బీఆర్ఎస్ బీటీం, యూటీం అంటూ మల్లారెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలపై కల్వకుంట్ల కవిత విరుచుకుపడటంతో అందుకు దీటుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. . కవిత చరిత్ర ఏంటో తనకు తెలుసునని ఆయన అన్నారు. ఆమె ఏ బంగారం దుకాణాన్ని వదలలేదని అన్నారు. కేసీఆర్ పై అభిమానంతో తాము కవితపై మాట్లాడటం లేదని మాధవరం కృష్ణారావు అన్నారు. నీ సంగతి, నీ మొగుడు సంగతి ఏంటో తనకు తెలుసునని అన్నారు.మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసునని మాధవరం కృష్ణారావు అన్నారు. నీ బండారం బయటపెడితే నువ్వు బయట కూడా తిరగలేవని మాధవరం కృష్ణారావు అన్నారు. హరీశ్ రావును పార్టీ నుంచి వెళ్లగొట్టి, కేటీఆర్ ను అరెస్ట్ చేయించి దోచుకు తినడానికే ప్లాన్ చేశామని ఆయన మండిపడ్డారు. నీ మొగుడి అక్రమాల చిట్టా తన వద్ద ఉందని మాధవరం కృష్ణారావు అన్నారు. ఇలా కల్వకుంట్ల కవిత రెండు అని నాలుగు తగిలించుకుని తిరుగుతున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

### డిప్యూటీ సీఎం ఫోటో మార్ఫింగ్
### పోలీసులకు పిర్యాదు చేసిన కిరణ్ రాయల్
### వైసీపీకి హెచ్చరిక

తిరుపతి వైసీపీ సోషల్ మీడియా హద్దు దాటుతుంది. పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకుంటూ చూస్తూ ఊరుకోం. ఇష్టానుసారం పోస్టులు పెడితే తాట తీస్తామని జనసేన నేత కిరణ్ రాయల్ హెచ్చరించారు.

కిరణ్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా మొదట వినియోగించింది జనసేన పార్టీనే. కొందరు వైసీపీ పేటీఎం బ్యాచ్ తమ పేజీలో ఆర్థిక నేరస్తుడు జగన్ కాళ్లు డిప్యూటీ సీఎం మొక్కినట్లు ఫోటోలు వైరల్ చేస్తున్నారు. మేము మార్ఫింగ్ ఫోటోలు పోస్ట్ చేయడం మొదలెడితే మీ కాపురాలు కూలిపోతాయి. పరకామణి కేసులో జనసేన నాయకులు 30 లక్షలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు . అయితే ఈ ఘటనలో భూమన ఫ్యామిలీకి 30 కోట్ల మేర పరకామణి కేసులో స్వాహా చేశారా. వైసీపీ పేటీఎం బ్యాచ్ పోస్టులపై పోలీసులకు పిర్యాదు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమలో జనసేన లీగల్ సెల్ నాయకులు శ్రీ హరి, శివ కుమార్ ,రాహుల్,జనసేన నాయకులు నోజ్, లోకేష్, ముని, పురుషోత్తం ఇతరులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

తిరుపతి జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కాలేజీ భవనం పైనుంచి దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసాడు. నారాయణ కాలేజీ భవనం పైనుంచి దూకి.. చంద్రగిరి మండలం అగరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి మహిధర్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

వేధింపులు భరించలేక మూడు అంతస్తుల భవనం పైనుంచి దూకినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మహిధర్ రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి స్నేహితులు, కాలేజీ సిబ్బంది అతడిని అమర హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి హౌస్ అరెస్టు

ఏలూరు దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. కొండ్రప్రోలుపాలెంలోని అయన ఇంటి దగ్గర పోలీసులు మోహరించారు. దెందులూరు సంతపేట నుంచి ప్రదర్శనకు వైసీపీ ఏర్పాట్లు చేసింది. దెందులూరులోనే బుధవారం ఈరోజు టీడీపీ సమావేశం చేసింది. ఈ నేపథ్యంలో ముందస్తుగా అబ్బయ్యచౌదరిని హౌస్ అరెస్టు చేసారు.

# లోకల్ లైట్...

హైదరాబాద్, డిసెంబర్ 10, పార్టీ పవర్‌లో లేదు. పైగా సిచ్యువేషన్స్ బాలేవు. పోనీ పట్టుబట్టి అభ్యర్థులను గెలిచిపించినా..ఎన్నికయ్యాక వాళ్లు పార్టీలో ఉంటారో జంప్ అవుతారో తెలియదు. ఎందుకొచ్చిన టెన్షన్. లైట్ తీసుకుంటే పోలా అంటోందట బీఆర్ఎస్. అందుకే సర్పంచ్ ఎన్నికలపై గులాబీ పార్టీ సీరియస్‌గా ఫోకస్ పెట్టడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఓవైపు సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని జిల్లాల టూర్ చేస్తుంటే..బీఆర్ఎస్ మాత్రం కనీసం పట్టించుకోవడం కాదు కదా..ఓ సమీక్ష కూడా చేయకపోవడం చర్చకు దారితీస్తోంది.తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రాజకీయం అంతకంతకు హీటెక్కుతోంది. నువ్వానేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు. చాలా చోట్ల కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అయితే పంచాయతీ ఎన్నికల వేళ..జిల్లా టూర్‌లో బీఆర్ఎస్‌పై విమర్శల దాడి చేస్తున్నారు.

ప్రజాపాలన రెండేళ్ల సంబరాల పేరుతో జిల్లాల్లో పర్యటిస్తున్న రేవంత్..సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వరాల జల్లులు కురిపిస్తున్నారు. వెళ్లిన చోటల్లా పెద్దఎత్తున నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు ముఖ్యమంత్రి. సాధ్యమైనంత వరకు మెజారిటీ పంచాయతీలను గెలుచుకోవాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ఇండైరెక్ట్‌గా పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెబుతున్నారు. దీన్ని బట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలను ఎంత సీరియస్‌గా తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు.ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మాత్రం పంచాయతీ ఎన్నికలను లైట్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి తర్వాత ఇంకాస్త నిరాశ చెందిన గులాబీ పార్టీ ఇంకా దాని నుంచి బయటకు రాలేకపోతోందన్న చర్చ జరుగుతోంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు అంటే ఎలాగూ అధికార పార్టీదే పైచేయి ఉంటుంది. పైగా పట్టుబట్టి అభ్యర్థులను పెట్టి గెలిపించినా వారు పార్టీలో ఉంటారో లేదోనన్న డైలమా ఉందట. అన్నింటికి మించి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఫండింగ్ చేయడం కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇంచార్జ్‌లకు ఇప్పుడున్న పరిస్థితుల్లో భారంగా మారనుంది.ఈ అంశాన్నింటిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ ఎన్నికలను లైట్ తీసుకుందట బీఆర్ఎస్. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉంటుంది కాబటి..అప్పుడు ఎంతో కొంత ఫోకస్ చేయాలని భావిస్తోందట. మెయిన్‌గా అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పని చేసుకుంటూ పోవాలనేది బీఆర్ఎస్ కారు పార్టీ ఆలోచనగా చెబుతున్నారు. 20 నుంచి 30 నియోజకవర్గాలు మినహా మిగతా నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు పంచాయతీ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలంగాణ భవన్ వర్గాల్లోనే చర్చ నడుస్తోంది. పార్టీ క్యాడర్ స్ట్రాంగ్‌గా ఉన్నచోట..ఎమ్మెల్యేలు అండదండలు ఉన్న దగ్గర..కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటున్నారట బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు. రాష్ట్ర పార్టీ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదని..అంతర్గతంగా మాజీ మంత్రులు ఓసారి జిల్లాల వారీగా సమీక్ష చేశారని అంటున్నారు.పంచాయతీ ఎన్నికలను కారు పార్టీ లైట్ తీసుకోవడానికి ఎన్నో రీజన్స్ ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలిపించుకున్నా ఆ తర్వాత వాళ్లను అధికార కాంగ్రెస్.. పార్టీలో చేర్చుకుంటుందని బీఆర్ఎస్ భావిస్తోందట. ఇప్పటికే చాలాచోట్ల బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలనుకున్న సర్పంచ్ అభ్యర్థులు..కాంగ్రెస్ నేతల ప్రలోభాలకు వెళ్లిపోయారని గులాబీ పార్టీ నేతలు వాపోతున్నారు. దీంతో కారు పార్టీ నుంచి పోటీ చేసేందుకు కొన్నిచోట్ల అభ్యర్థులు కూడా లేరన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ తాము బలపరిచిన అభ్యర్థులు గెలిచినా..అభివృద్ధి పేరుతో హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా స్థానిక ఎన్నికలపై పార్టీ చేతులు ఎత్తేస్తే రానున్న రోజుల్లో క్యాడర్ చేజారిపోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్‌లో అంతర్గత చర్చ జరుగుతోంది



# 3,250 సార్లు కాలినడకనే తిరుమలకు..

తిరుమల శ్రీవారిని ఒకసారి దర్శించుకుంటేనే జన్మ ధన్యమైందని భక్తులు ఆనంద సాగరంలో తేలిపోతారు. అలాంటిది రెండుసార్లు కాదు.. ఇరవై సార్లు కాదు.. ఇప్పటి వరకు ఏకంగా 3,460 సార్లు ఆ దేవదేవుణ్ని దర్శించుకున్నారు 71 ఏళ్ల ఓ భక్తాగ్రేసరుడు. అందులో 3,250 సార్లు కాలినడకనే తిరుమల వెళ్లడం మరో విశేషం. తిరుపతికి చెందిన వెంకట రమణమూర్తి ఎస్‌బీఐలో మేనేజర్‌గా చేసి 2014లో రిటైరయ్యారు.

# ఎన్నికలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు

### షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ హెచ్చరిక

### ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించం

### డబ్బు-మద్యం పంపిణీ చేస్తే చర్యలు తప్పవు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఎన్నికల నియమాలని అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిఐ విజయకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు, గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని సీఐ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 405 10 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, మొత్తం 500 మంది పోలీసు సిబ్బంది పహారా కాస్తారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు ఏసీపీలు, ఆరు మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు తదితర సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా ఆటంకపరిచిన అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విజయకుమార్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేక్షించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు..

# కలహాల కాపురం కాంగ్రెస్ ను ఎం చేస్తుందో

హైదరాబాద్, డిసెంబర్ 10, కాంగ్రెస్‌లో కలహాలు కామన్. ఓ నేత అంటే మరో లీడర్‌కు పడదు. ఇంకో నాయకుడి ఎదుగుదలను మరొక నేత డైజెస్ట్ చేసుకోలేరు. ఇక పవర్‌లోకి వచ్చాక ఈ గొడవ ఇంకా ఎక్కువైంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల వేళ.. ఇంటి పోరు హస్తం పార్టీకి హెడెక్‌గా మారిందట. మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఆధిపత్య పోరు..సర్పంచ్ ఎన్నికల్లో పోటీనే మార్చేసిందట. ఏ ఊరికి వెళ్లినా కనీసం ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ ఉండటంతో.. ఎక్కడ తమ పుట్టి మునుగుతుందేమోనని టెన్షన్ పడుతున్నారట హస్తం పార్టీ పెద్దలు.అధికార హస్తం పార్టీకి నల్గొండ జిల్లా కంచుకోట. 12 అసెంబ్లీ సీట్లు ఉంటే ఒక్క సూర్యాపేటలో మినహా మిగతా 11 సీట్లను తన ఖాతాలో వేసుకుంది కాంగ్రెస్ పార్టీ. జిల్లాలో కీలక పదవులన్నీ కాంగ్రెస్ నేతల చేతుల్లోనే ఉన్నాయి. చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికల్లోనే హస్తం పార్టీకి అసలు సమస్య వచ్చి పడిందట. ఇన్నాళ్లుగా లీడర్ల మధ్య నడిచిన కోల్డ్ వార్ కాస్త.. వర్గపోరుగా మారి..రచ్చకెక్కి ఇంటిపోరును రోడ్డున పడేస్తుందట. ఇప్పటికే పాత, కొత్తగా విడిపోయిన అధికార పార్టీ నేతలు పార్టీలో కుంపటి పెట్టారట. జరుగుతున్న పరిణామాలు తెలుస్తున్నా..నోరెత్తలేని పరిస్థితుల్లో ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని ఆ పార్టీ సీనియర్ లీడర్లే చెబుతున్నారు. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో ఇటువంటి ఇంటి పోరు ఎక్కువగా ఉందని అంటున్నారు హస్తం నేతలు.ఆధిపత్య పోరుతో పల్లె పోరు అధికార హస్తం పార్టీకి చెమటలు పట్టిస్తోందట. ఉమ్మడి జిల్లాలో దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తే దాదాపు అన్నిచోట్ల పోటీ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగానే ఉంటోందట. హస్తం పార్టీ లీడర్లే వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారట. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్..వలస కాంగ్రెస్ లీడర్ల మధ్య గట్టి ఫైట్ నడుస్తోందట. సీనియర్ కాంగ్రెస్ నేతల అనుచరులు కూడా రంగంలోకి దిగడంతో బుజ్జగింపులు కత్తి మీద సాములాగా మారాయంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు బుజ్జగించినా పెద్దగా ఫలితం ఇవ్వకపోవడంతో తలలు పట్టుకున్నారట.తమ నేతల మధ్య పోటీ ఎక్కడ విపక్షాలకు మేలు చేస్తుందోనన్న టెన్షన్ అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోందట. పైకి మాత్రం ఎవరు గెలిచినా తమ పార్టీ వారే కదా అంటున్నప్పటికీ..ఇంటిపోరు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గానికి చెందిన వారు కూడా నామినేషన్లు వేశారట.మొదటి దశ పోలింగ్ జరిగే మెజార్టీ పంచాయతీల్లో దాదాపుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులే బరిలో ఉన్నారట. రాజకీయంగా ప్రభావం చూపే సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి అనుచరులు బరిలో నిలవడంతో నకిరేకల్ హస్తం రాజకీయం వేడెక్కుతోంది. మార్కెట్ కమిటీల నియామకం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం మధ్య గ్యాప్ పెరిగిందనే ప్రచారం బలంగా ఉంది. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే కావడంతో సీనియర్ నేతలు కూడా తమకు ఎందుకొచ్చిన లొల్లి అని మౌనంగా ఉంటున్నారట.మంత్రి అండ చూసుకొని కొందరు గ్రామ, మండల స్థాయి నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే వేముల వీరేశం అసహనంగా ఉన్నారట. మంత్రి కూడా నో డిస్కషన్స్..మన మనుషులు బరిలో ఉండాల్సిందేనని పట్టుబట్టడంతో పలు చోట్ల పోటీ తప్పలేదని అంటున్నారు. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే వ్యూహాలకు పదును పెడుతుండటంతో నకిరేకల్ కాంగ్రెస్ రాజకీయం వేడుక్కుతోంది. ఇక తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయులు, దివంగత నేత దామోదర్ రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో బరిలో ఉన్నవారిలో ఎక్కువ మంది తమ పార్టీ వాళ్లేనని హస్తం పార్టీ నేతలే చెప్తున్నారు.కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌గా విడిపోయిన క్యాడర్..ఎవరికి వారు నామినేషన్లు వేశారు. నియోజకవర్గంలోని 90శాతం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సపోర్టర్సే బరిలో ఉన్నారుట. పలుచోట్ల ముగ్గురు కాంగ్రెస్ మద్ధతుదారులు పోటీలో ఉండటంతో క్యాడర్ తలలు పట్టుకుంటున్నారట. ఓవైపు ఎమ్మెల్యే వర్గం, మరోవైపు దామోదర్ రెడ్డి వర్గంగా విడిపోయి ఎవరికి వారు పోటీ చేస్తుండడంతో ఎవరికి ఎవరు నచ్చచెప్పాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందట.సూర్యాపేట నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి వర్గంగా విడిపోయి బరిలో నిలిచారు. ఇక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చెందిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లోనూ పలుచోట్ల సొంత పార్టీ నేతలే పోటీ పడుతుండటం ఆశ్చర్యంగా మారింది. మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేస్తే..రాకరాక ఈ సారి అవకాశం వచ్చిందని..సమీకరణాల పేరుతో కొత్తవారికి టికెట్ ఇస్తున్నారంటూ పాత క్యాడర్ తీవ్ర ఆందోళనకు గురవుతోందట.మిర్యాలగూడలో కూడా పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతల మధ్యే హోరాహోరీ పోరు కొనసాగుతోంది. పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు కాకపోవడం..ఎవరు గెలిచినా తమ పార్టీనే కదా అన్న ధీమాతో ఎమ్మెల్యేలు పలుచోట్ల పల్లె పాలిటిక్స్ జోలికి పోవడం లేదు. ఎవరు గెలిచినా పార్టీకి నష్టం లేదని ఎమ్మెల్యేలే అంటున్నారట. అయితే ముఖ్యనేతలను నమ్ముకొని పోటీ చేసి ఆర్థికంగా నష్టపోతే తమ పరిస్థితి ఏంటని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారట.మరోవైపు అధికార పార్టీ అన్న తర్వాత ఆశావహులు ఎక్కువగా ఉంటారని కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదే అదనుగా వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో తమ మద్ధతుదారులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఉవ్విళ్లూరుతోంది. పలుచోట్ల వామపక్ష పార్టీలతో అవగాహన కుదుర్చుకుంటూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు గులాబీ లీడర్లు.

# ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు..

### ఇదే సీఎం చంద్రబాబు విజన్: మంత్రి లోకేశ్

### దేశ ఏఐ విప్లవంలో ఏపీని అగ్రగామిగా నిలుపుతామన్న మంత్రి లోకేశ్

### ఏపీలో సమర్థ నాయకత్వం, వేగవంతమైన అనుమతులు ఉన్నాయని వెల్లడి

### మార్చిలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేస్తామన్న లోకేశ్



శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలుమంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీ నుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం అని చెప్పారు.దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతాంఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్ తో రెండు గంటల పాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలనేది సీఎం చంద్రబాబు విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ సృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేశ్ చెప్పారు.

# నెగటివ్ వద్దు...పాజిటివ్ ఆలోచనలతో పనిచేయండి

### ప్రభుత్వ ఆదేశాలు ఎలా అమలు చేయాలో చూడాలి

### పని, ఫలితమే కాదు....అధికారుల వ్యవహార శైలీ బాగుండాలి

### హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 10: హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో వారిని ప్రేరేపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. అధికారులు ఎవరూ ప్రతికూల ఆలోచనలు చేయవద్దన్నారు. ఏ పని చెప్పినా, ఏ కార్యక్రమం తలపెట్టినా కొందరు ప్రతికూల ఆలోచనలు చేస్తున్నారని, ఎలా ఆ పనిచేయకుండా ఉండాలి అనే విధంగా కొంతమంది ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ పద్ధతిని విడనాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక కార్యక్రమం తలపెట్టినా, ఒక ఆదేశం ఇచ్చినా సానుకూలంగా తీసుకుని దాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వంలో ఏ స్థాయిలో అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. "చాలా మంది అధికారులు ఎంతో అద్భుతంగా పనిచేస్తారు...మంచి ఫలితాలు చూపిస్తారు అయితే వారి వ్యవహార శైలి, అనుసరించే విధానం కూడా బాగుండాలి. ప్రజలు, అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఎంత మంచి ఫలితం సాధించినా...ఆ అధికారి ప్రవర్తన కూడా కూడా ముఖ్యమే" అని సీఎం అన్నారు. "ప్రభుత్వంలో అనేక శాఖల్లో 18 నెలల్లో చాలా మార్పులు తెచ్చాం. అయితే దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉంది. ఈ రెండు శాఖలు ఇంకా పికప్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత తిరుమల శ్రీవారి ఆలయంలో అనేక మార్పులు తెచ్చాం. ఆ తరహా మార్పులు దేవాదాయ శాఖలోని ప్రతి దేవాలయంలో రావాలి. ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ ఆన్ లైన్‌లో పొందే పరిస్థితి రావాలి. అన్ని సేవలు ఆన్ లైన్‌లో రావడానికి జనవరి 15 డెడ్ లైన్. దానికి అవసరమైన కసరత్తు పూర్తి చేసి ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంచాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# బస్ స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బుధవారం ఉదయం కర్నూలు బస్ స్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసారు. ×బస్టాండ్ లో రిజర్వేషన్ కౌంటర్, టాయిలెట్స్, డార్మిటరీ, ఉచిత త్రాగు నీరు, షాపులు, హోటల్ లు, నిఘా, భద్రత విభాగాలను పరిశీలించారు. ప్రయాణీకులతో మాట్లాడి సౌకర్యాల గురించి ఆరా తీసారు.

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## పదవ తరగతి విద్యార్థి మృతి

కామారెడ్డి స్కూలు పిల్లలను తీసుకెళ్తున్న ఆటో బోల్తా పడి పదవ తరగతి విద్యార్థి మృతి చెందాడు. మరో 14 మంది విద్యార్థులకు గాయాలు అయ్యాయి. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం సావర్గావ్ గ్రామం నుండి ఖండే గ్రామం ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్తుండగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థి ప్రణవ్(15) అక్కడికక్కడే మృతిచెందగా మరో 14 మంది విద్యార్థులు , గాయాలపాలైయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తుంగతుర్తిలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలను సహించేది లేదు

## – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న హత్యా రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల కేటీఆర్ అయనగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

"ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. అధికార మదంతో కాంగ్రెస్ గూండాలు సాగిస్తున్న అరాచకాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు," అని కేటీఆర్ హెచ్చరించారు

గత రాత్రి లింగంపల్లి గ్రామంలో సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఉప్పుల మల్లయ్య మృతి చెందగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తో పాటు మరో 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.

కార్యకర్తలకు కేటీఆర్ భరోసా

ఈ ఘటన తెలిసిన వెంటనే కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

"పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఎవరూ అధైర్య పడవద్దు. మరణించిన కార్యకర్త కుటుంబానికి మరియు గాయపడిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుంది," అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విశాఖ రోడ్ల మీద బండ్లపై టిఫిన్లు చేస్తే అంతే సంగతులు

విశాఖపట్నం నగర రోడ్ల వెంట బండ్లపై టిఫిన్ ల భాగోతం బయటపడింది. కొత్త కొత్త పేర్లతో టిఫిన్స్ పేరిట పాచిపోయిన ఆహారం అమ్ముతున్నారు. ఎంవీపీలో చిట్టి చిట్టి నేతి ముత్యాల ఇడ్లీల పేరిట టిఫిన్ బండ్లు ఇదే వ్యాపారం చేస్తున్నారు. జీవీఎంసీ షీ టీమ్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసారు. పాచిపోయిన, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. మష్రూమ్, పనీర్ వంటి కర్రీలు కంపుకొడుతున్నట్లు, దుర్వాసనలు వేస్తున్నట్లు గుర్తించారు.

## హుజురాబాద్ లో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు




హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన వీరుడు పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. 1860 నుండి 1900 కాలంలో బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న అప్పటి నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి పోరాడిన ధీశాలి పండుగ సాయన్న అని అన్నారు. సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్ హుడ్ సాయన్న అని కొనియాడారు. అంతేకాకుండా ప్రత్యేక బీసీ సామ్రాజ్యం కోసం సామాజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బీసీల సామ్రాజ నిర్మాణానికి కృషి చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, ప్రజాసంఘాల నాయకులు సొల్లు బాబు, వేల్పుల రత్నం, తులసి లక్ష్మణమూర్తి, ఖలీద్ హుస్సేన్, ముక్క రమేష్, ఇప్పకాయల సాగర్, ఉప్పు శ్రీనివాస్, కేఆర్ బిక్షపతి, న్యాయవాది కామణి సమ్మయ్య, మమునూరు ప్రవీణ్, ఎర్రబోజు నారాయణ, అనగోని శ్రీనివాస్, బత్తుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్ పెద్దముల్ లో మొదటి విడత ఎన్నికల ఏర్పాట్ల భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, భద్రతా చర్యలు, సిబ్బంది వసతులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎన్నికలు స్వేచ్ఛాగానూ, నిష్పక్షపాతంగానూ జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసి, ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలు సురక్షితంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్దముల్ ప్రాంతంలో కలెక్టర్ పర్యటనతో అధికారులు సన్నద్ధతను మరింత పెంచి, తొలి విడత ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు చురుకుగా చర్యలు చేపడుతున్నారు.

## వైసిపి గ్రామ కమిటీల ఏర్పాటు

బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం. దమ్మనపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయుటకు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా.మండల ఉపాధ్యక్షులు .చేన్ను రాజశేఖ. వైసిపి నాయకులు . బయన్న రమణారెడ్డి. వెంకటేశ్వర్లు ఎంపీటీసీ. సీతారామిరెడ్డి.బి ఎల్లారెడ్డి. ముని రెడ్డి. లక్కినేని ఓబయ్య ప్రసా దు శ్రీనివాసులు. బతల గురుస్వామి.పి .కృష్ణారెడ్డి. పీరయ్య. శివయ్య. రంగనాయకులు. శివారెడ్డి. గురు శంకర్. బాలుడు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లోని కి .పోయి వారితో అక్కడే రచ్చబండ సమావేశాన్ని ఏర్పాటు చేసి.ప్రజాస్వామ్య పద్ధతిలో పంచాయితీ కమిటీలను. ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగిందని అందులో భాగంగానే వివిధ రకాలైన కమిటీలను వైయస్సార్ పార్టీకి అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలను ఎన్నుకొని. మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని. గతంలో మాదిరి కాకుండా ప్రతి కార్యకర్తలకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందని.ఈ కూటమి ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదని. అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. విద్యార్థులు. రైతులు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో సరిగా పనిచేయడం లేదని. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు నవరత్నాల కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలను బటన్ నొక్కి లబ్ధిదారుల.వారి అకౌంట్లోనే నేరుగా వేసేవారని. ఈనాడు వ్యాపార రంగం. రియల్ ఎస్టేట్. మరియు బేల్దారులు. కార్పెంటర్ లు . పెయింటర్లు.చేతి వృత్తుల వారికి పనులు లేక అవస్థలు పడుతున్నారని. కావున ప్రజలు ఇప్పుడు మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గట్టిగా కోరుతున్నారని ఆయన అన్నారు.

## మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు బీభత్సం

రంగారెడ్డి రాచకొండ కమిషనరేట్‌కు చెందిన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ నుండి మందమల్లమ్మ చౌరస్తా ప్రధాన రహదారి వద్ద, దాదు నగర్ సమీపంలో ఒక తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది.అధిక వేగంతో వస్తున్న కారు ఆకస్మాత్తుగా అదుపు తప్పి రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై కేసు నమోదు చేసిన మీర్పేట్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆర్కే బీచ్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం

విశాఖపట్నం విశాఖపట్నం నగరంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆర్కే బీచ్ సమీపంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బీచ్కు ఎదురుగా ఉన్న ప్రాంతంలో గల రాధ బీచ్ రెసిడెన్సీ అనే అపార్ట్మెంట్ కాంప్లెక్స్‌ని ఆరవ అంతస్తులో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే మంటలు భారీగా ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది. దీంతో భయాందోళన వాతావరణం నెలకొంది. ఈ సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను నియంత్రించి, వాటిని ఇతర ఫ్లాట్లకు వ్యాపించకుండా అదుపులోకి తీసుకురావడానికి సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. అగ్నిప్రమాదం జరిగిన ఫ్లాట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా రక్షించేందుకు పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో దట్టమైన పొగ ఆవరించి ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది. ఈ భారీ అగ్నిప్రమాదం ఎలా సంభవించింది అనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరో అంతస్తులోని ఆ ఫ్లాట్లో ఉన్నవారి నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను నిర్ధారించడానికి పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగిందా, లేదా వంటగదిలోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల జరిగిందా అనే అంశాలపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు.

## అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి

### అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంతృప్త స్థాయిని నమోదు

### సీఎం చంద్రబాబు నాయుడు

### అమరావతి మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.




చంద్రబాబు మాట్లాడుతూ పీపీఎలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్లో యూనిట్ విద్యుత్ను రూ.5.19 చొప్పున కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దానిని రూ.4.92కు తగ్గించామని అన్నారు.

మొత్తంగా రూ.9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చింది..అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించాం. ఈ ఏడాది విద్యుత్ ఛార్జీలు పెంచం.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.

ఐదేళ్లల్లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్కు రూ.4కు తగ్గించేలా కృషి చేస్తున్నాం. అందరం కలిసి సూపర్ సిక్స్ను సూపర్ హిట్ చేశాం. ఒక్క పెన్షన్లలోనే ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లకు పైగా పేదలకు పంపిణీ చేశాం. ఏపీ బ్రాండ్ అనేది చాలా స్ట్రాంగ్ బ్రాండ్. గత పాలకుల వల్ల ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ బ్రాండ్ తిరిగి తీసుకురాగలిగామని అన్నారు.



విశాఖ సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. మన యువతకు ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పటికప్పుడు ఎస్ఐపీబీలు పెట్టుకుని పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నాం. మొదటి త్రైమాసికంలో 12.02 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. రెండో త్రైమాసికంలో 11.28 శాతం వృద్ధి నమోదు అయ్యింది. 8.70 శాతం జాతీయ సగటు కంటే ఎక్కువ ప్రగతి సాధించగలిగాం . ఇక భవిష్యత్ కాలానికి 17.11 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీ అభివృద్ధి గురించి పార్లమెంటులో చెప్పే స్థాయిలో మనం అభివృద్ధి చెందుతున్నాం. నీటి భద్రత విషయంలో ముందు చూపుతో పని చేశాం. సాగు నీటి ప్రాజెక్టుల్లో 944 టీఎంసీల నిల్వ చేసుకున్నామని అన్నారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచన చేసి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. రాష్ట్రాన్ని జోన్లుగా, రీజియన్లుగా, కారిడార్లుగా, క్లస్టర్లుగా, హబ్లుగా విభజించుకుని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంతృప్త స్థాయిని నమోదు చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చక్కగా వ్యవహరించాలి. టీటీడీ పనితీరు మెరుగు అవుతోంది. కానీ దేవదాయ శాఖ పని తీరు మెరుగు పడడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి. జనవరి 15 నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో పరిస్థితి రావాలని అన్నారు.



## జర్మనీ నర్సింగ్ జాబ్స్ పేరుతో భారీ మోసం ఆరోపణలు

హైదరాబాద్ మూసారంబాగ్లోని విసా విజన్ కన్సల్టేన్సీ వద్ద బాధితులు అందోళనకు దిగారు. 50 కి పైగా యువత నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపిస్తామని చెప్పి, జర్మనీ నర్సింగ్ జాబ్స్ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేసిన నిర్వాహకులపై విద్యార్థులు విమర్శలు గుప్పించారు. జర్మన్ భాష శిక్షణ, వీసా, వసతి, ఉద్యోగం కల్పిస్తామని చెప్పి మోసపరిచినట్లు బాధితుల ఆరోపణ. నెలలు గడిచినా కన్సల్టెన్సీ డైరెక్టర్ డాక్టర్ రఘువీర రెడ్డి ? సీత స్పందించలేదని బాధితుల వాదన. బాధితులు మలక్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. త్రం కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్లు సమాచారం. దాడి చేశారని తప్పుడు పిర్యాదు చేసి తమపై బ్లాక్మెయిలింగ్ చేస్తున్నారని విద్యార్థుల ఆరోపించారు. నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తున్నాయని బాధితులు అంటున్నారు.

## ఫార్చ్యూన్ రెసి డెన్సీలో అగ్ని ప్రమాదం

విశాఖపట్నం విశాఖలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాద ఘటన విశాఖపట్నంలోని బీచ్ రోడ్డులో జరిగింది. బీచ్ రోడ్డులోని రాధా బీచ్ లో ఉన్న ఫార్చ్యూన్ రెసి డెన్సీలోని ఓ ఫ్లాట్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. భారీ ఎత్తున మంటలు అపార్ట్మెంట్ నుంచి వెలు పలికి వెల్లువెత్తాయి.ఈ హఠాత్మరి ణామంతో అపార్ట్మెంట్ వాసులు బెంబేలెత్తిపోయారు.ఈ క్రమంలోనే అపార్ట్మెంట్ వాసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమా పక సిబ్బంది హుటాహుటినా అపా ర్ట్మెంట్ వద్దకు చేరుకొని మంటలను అదుపు చేశారు.

# జాబ్ క్యాలెండర్ రూపొందించాలి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలి కవిత





హైదరాబాద్ ఫీ రీయింబర్స్మెంట్ బకాయిల కోసం విద్యార్థులు దత్త, శ్రీ శ్రీ ఖమ్మం నుంచి హైదరాబాద్ కు పాదయాత్ర చేసారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి ఆఫీస్ లో కల్వకుంట్ల కవిత ను కలిసారు. ఫీజ్ రీయింబర్స్మెంట్ సాధన పోరాటానికి అండగా నిలుస్తానని కవిత హామీ ఇచ్చారు.

కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థుల చదవుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక అంతకుముందున్న బకాయిలను చెల్లించలేదు. ఇప్పుడున్న ఏ ఒక్క బిల్లును కూడా కట్టటం లేదు. దీంతో ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని అన్నారు.

ఈ పరిస్థితి అర్థం చేసుకున్న దత్త, శ్రీశ్రీ అనే విద్యార్థి నాయకులు ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తూ వచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయాలని వాళ్లు ప్రొటెస్ట్ చేస్తున్నారు. ఫీజులు ప్రభుత్వం చెల్లించకపోవటంతో కాలేజ్ వాళ్లు పిల్లలను డబ్బులు కట్టాలని అడుగుతున్నారు. చాలా మంది కోర్సు అయిపోయి రెండు, మూడేళ్లు అవుతోంది. వాళ్ల ఫీజు చెల్లించకపోవటంతో వారికి యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అన్నారు.

దీంతో విద్యార్థులు ఉద్యోగాలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఇవ్వాళ సీఎం ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తున్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఆయన ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కూడా చెల్లించటం లేదు. ఉస్మానియాను వెయ్యికోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయలేదు. ఆయన ఎందుకు ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తున్నారో అర్థం కావటం లేదు. వెంటనే జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని అన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావు ఫ్రస్ట్రేషన్ లో వున్నారు అయన ఆరోపణలకు ఆధారాలతో వివరణ ఇస్తా కవిత



హైదరాబాద్ ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫ్రస్ట్రేషన్ ను బయట పెడుతొందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తా. ఆ మాటలకు ఫీలయ్యేది లేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం పనిచేస్తలేవు. జనం గళంగా జాగృతి పనిచేస్తుందని అన్నారు. కూకట్ పల్లి 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే నేను చెప్పాను. ఇవ్వాళ మనం కంటోన్మెంట్ లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్ లో ఉన్నాం. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్ ను బాగు చేశారు. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవు. వాటిని మేము ఏర్పాటు చేస్తాం. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారు. అంగన్ వాడీలో హెల్పర్లు లేరు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని అన్నారు.

స్కూల్స్, హాస్పిటల్స్ లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నాం. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నాం. మా వరకు చేయగలిగేది మేము ఒక సంస్థ గా చేస్తాం. టాప్ టెన్ విద్యార్థులకు మా తరఫున స్కాలర్ షిప్ లు ఇస్తాం. అదే విధంగా ప్రభుత్వం సాధించే వాటిని కూడా మేము చేయిస్తాం. ఏ జిల్లా కు వెళ్లిన ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందని అన్నారు.

ప్రజల సమస్యలను వీలైనంతగా మేము పరిష్కరిస్తాం. గత ప్రభుత్వం లో నన్ను నిజామాబాద్ కే పరిమితం చేశాను. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది. ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నా. మేము చేయగలిగేవి చేస్తాం. మిగిలిన సమస్యలపై ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తా. మంచిని మంచి, చెడును చెడు అనే అంటాం. ఈ స్కూల్ ను బాగు చేశారు. బాగుందనే అంటాం. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదు. పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదు. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మినోళ్ల గొంతు కోస్తున్న మంథని ఎమ్మెల్యే

- ముఖం చెల్లకనే బీఆర్ఎస్ పార్టీ వాళ్లను ఏకగ్రీవం చేశారు
- కాంగ్రెస్‌లో ఉండే నాయకులు ఇప్పటికైనా ఆలోచన చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని ఇరువై ముప్పై ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకుల గొంతు కోసిన చరిత్ర మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌కు ప్రజల్లో నమ్మకం విశ్వాసం కోల్పోయినట్లు కన్పిస్తోందని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెప్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ పెద్ద మోసగాడు ఐస్ గడ్డతో చంపేస్తడని చెప్పితే పెడచెవిన పెట్టే ఈ సమాజం, కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అర్థం చేసుకుంటలేరని ఆయన అన్నారు. ఇందుకు ఈసారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికే నిలువెత్తు నిదర్శన్నామన్నారు. మూడోసారి మంత్రిగా 40ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్న కుటుంబం వాళ్లు పెట్టిన క్యాండేట్లు గెలుస్తలేరని నిర్ణయం అయి నమ్మినోళ్ల గోంతులు కోశాడని ఆయన అన్నారు. మంత్రి అయిన తర్వాత మొదటిసారి మంథనిలో నిర్వహించిన ర్యాలీలో గొప్ప గొప్ప శ్లోకాలు చదివాడని, ఈసారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తాము చెప్పిన వారు మాత్రమే ఊరికి ఒక్కరే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఉంటారని, గతంలో ఊరికి ఇద్దరు ముగ్గురు నిలబడితే బీఆర్ఎస్ వాళ్లు గెలిచారని, అలాంటి పరిస్థితి ఇప్పుడు ఉండదని నమ్మించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాట తప్పాడని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ఈసారి ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కోల్పోయామని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ 30ఏండ్లుగా పార్టీ జెండా మోసిన నాయకులను పక్కకు పెట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి ఏకగ్రీవం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంప్రమైజ్ చేసి మా పార్టీ మెంబర్ షిప్ ఉన్నవాళ్లకు అవకాశం కల్పించడంలో మంథని ఎమ్మెల్యే నీతిని ఆ పార్టీ నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. మైదుపల్లిలో పంతంగి లక్ష్మన్, చందనాపూర్‌లో కొండ శ్రీను, మహాదేవ్‌పూర్‌లో జువ్వాజి తిరుపతిలకు కండువా కప్పి కాంగ్రెస్ నాయకులను మోసం చేశాడన్నారు. చందనాపూర్‌లో బాబుమియా అనే నాయకులు అనేక ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ వేరే పార్టీ నాయకులతో కనీసం మాట్లాడడని, అలాంటి నాయకుడిని మోసం చేశాడని వాపోయారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే ఎలా మోసం చేస్తాడో గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడ బానిసలుగా ఉంటరు కాబట్టే వాళ్లకు అర్థం కాదని విమర్శించారు. మంథని ఎమ్మెల్యే గొప్పవాడిగా తెలివితక్కువ ఉన్న మేధావులు కీర్తిస్తా ఉంటారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యేకు ప్రజల్లో ముఖం చెల్లి ఉంటే మా పార్టీ వాళ్లను తీసుకుని కండువా ఎందుకు కప్పాడో కాంగ్రెస్ నాయకులకే సమాధానం చెప్పాలన్నారు. మహాదేవ్‌పూర్‌లో మొన్న రాత్రి గుడాల అరుణ అని ప్రకటించి మళ్లీ మరుసటి రోజున హసీనాబాను అని ప్రకటించారని, ఇలాంటి మోసాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపవాసం ఉండి సద్దులు తెచ్చుకుని ఆ కుటుంబం కోసం పని చేసిన వాళ్ల గొంతు కోస్తున్నారని, దుద్దిళ్ల శ్రీధర్‌ను గొప్పగా అనే మూరు&ఢలు ఇప్పటికైనా ఆలోచన చేయాలని హితవు పలికారు. అలాగే గాజులపల్లి, ఎగ్లాస్‌పూర్‌లాంటి అనేక గ్రామాల్లో ఇద్దరు ముగ్గురిని బరిలో నిలిపారని, పార్టీ రూల్స్ దాటితే చర్యలు అని ప్రకటన చేసిన మంత్రి ఇప్పటి వరకు ఎవరినైనా సస్పెండ్ చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలని, రాజకీయాల్లోకి ప్రత్యక్షంగా తీసుకువచ్చిన తమకు వాళ్ల నీతి వ్యవహారశైలి పూర్తిగా తెలుసునని, దగ్గరుండి చూశాం అనుభవించాం కనుకనే పదేపదే చెప్తున్నామని అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, కాయితి సమ్మయ్య,పుప్పాల తిరుపతి,మాచిడి సత్యనారాయణ గౌడ్, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, పోలు కనకరాజు, మబ్బు నాగరాజు, జంజర్ల మురళి,సంతోష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం

### నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని నగర్ ఎమ్మెల్యే తలసాని ఆదేశం





జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో ఇండ్లను ఆనుకొని భారత్ గ్యాస్ గోదాం నిర్మిస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఇటీవల కలిసి పిర్యాదు చేశారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి అల్లా ఉద్దిన్ కోటి ప్రాంతంలో పర్యటించి గ్యాస్ గోదాం నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతంలో, ఇండ్ల మధ్యలో గ్యాస్ గోదాం నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం వలన భవిష్యత్ లో ప్రమాదాలు ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అమీర్ పేట లోని రేణుక నగర్ లో ఉన్న గ్యాస్ గోదాం వలన ఆప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే గ్యాస్ గోదాం నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, పనులను నిలిపే వేసేలా నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో స్థానిక ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ గ్యాస్ గోదాం ఏర్పాటు చేయడాన్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

కమిషనర్ తో మాట్లాడిన తలసాని

సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో జనావాసాల మధ్య గ్యాస్ గోదాం నిర్మాణం కోసం ఉఊఓఅ ఇచ్చిన అన్ని అనుమతులను వెంటనే రద్దు చేయాలని, జరుగుతున్న పనులను అడ్డుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉఊఓఅ కమిషనర్ కర్ణన్ ను కోరారు. గ్యాస్ గోదాం ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అక్కడి నుండే కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. గోదాం నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కమిషనర్ తో పాటు అన్ని శాఖల అధికారులకు లేఖలను అందజేశారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో గ్యాస్ గోదాం నిర్మాణ పనులు నిలిపి వేయాలని అధికారులు నిర్వాహకులను ఆదేశించారు.

## ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసిన ఎన్నికల సంఘం సీఈఓ సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే

రాజన్న సిరిసిల్ల సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల గోడౌన్ ను ఎన్నికల సంఘం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు సాధారణ తనిఖీలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ వద్ద ఉన్న ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసేందుకు ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి సీఈఓ సుదర్శన్ రెడ్డి చేరుకోగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఈఓ.. ఇంచార్జి కలెక్టర్ తో పలు అంశాలపై చర్చించారు. అక్కడి నుండి సీ ఈ ఓ నేరుగా సర్దాపూర్ లోని ఈవీఎం గోడౌన్, ఈవీఎంలను ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారుకార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

శ్రీశైలం ప్రాజెక్ట్ సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మ అధ్యక్షతన రాజనీతి శాస్త్రము మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి మానవ హక్కులు అత్యంత ముఖ్యమైనవని వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోని పౌరులందరికీ ఆయా దేశాలు హక్కులను కల్పించాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అయినటువంటి డాక్టర్ ఎం. బుచ్చయ్య గారు మాట్లాడుతూ ప్రతీ పౌరుడు తమ హక్కులతోపాటు బాధ్యతలను కూడా తెలుసుకొని వాటిక అనుగుణంగా మసులుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రాజన్న,టీ. ఇందిరా ప్రియదర్శిని, షాహిదా, డాక్టర్ వై కిరణ్ కుమార్, శ్రీమతి మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డిసెంబర్ 20 వ తేదీ లోగా వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి

## డిసెంబర్ 20 వరకు పెనాల్టీ లేకుండా అవకాశం

## -వ్యాపారులకుGHMC విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 10,2025:గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను డిసెంబర్ 20, 2025 లోపు రెన్యువల్ చేసుకోవాలని GHMC కోరింది.

ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

నిర్ణయించిన గడువు లోపు రెన్యువల్ చేస్తే ఎటువంటి పెనాల్టీ ఉండదని స్పష్టం చేసింది.

%+ఎవీజ% ఆమోదించిన రీన్యువల్ పెనాల్టీ వివరాలు ఇలా ఉన్నాయి:

డిసెంబర్ 20, 2025 లోపు పెనాల్టీ లేదు

డిసెంబర్ 21, 2025 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు %-% 25% పెనాల్టీ

ఫిబ్రవరి 20, 2026 తరువాత %-% 50% పెనాల్టీ

పెనాల్టీ లేకుండా రెన్యువల్ కు చివరి తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో, చివరి నిమిషం రద్దీ, పెనాల్టీలు తప్పించుకోవాలంటే వ్యాపారులు ముందుగానే రీన్యువల్ పూర్తి చేసుకోవాలని GHMC సూచించింది.

# 31నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ.




బద్వేలు బద్వేలు నాలుగు రోడ్ల కూడలి లో మంగళవారం బిల్డింగ్ కార్మికుల అడ్డా వద్ద డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ఏ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ యం. చిన్ని మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ,బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు అన్ని వర్గాలు ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి:

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. మొదటి విడతలో నేడు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రేణిగుంటలో కోతి దాడి: 8 మందికి తీవ్ర గాయాలు...



రేణిగుంట:డిసెంబర్10, తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఓల్డ్ చెక్ పోస్ట్ సమీపంలోని ఆర్ ఈ రైల్వే క్వార్టర్స్, ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ వెనుక కోతుల హల్చల్ చేత 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెడ చెవులు కొరికి వేస్తూ దాడి చేసిన కోతులు నివాసితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాత రైల్వే క్వార్టర్స్ లో భద్రత లోపం కారణంగా ఈ ఘటన జరిగింది.

# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి...

## రెవెన్యూ భూసమస్యలు మరియు రీ సర్వే అంశాలపై సమీక్షా...

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి డిసెంబర్ 10: జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్. వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లాలోని. డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులరీ?సేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్, మూటేషన్ ఐ వి ఆర్ ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులరీ?సేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్ లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర్ణయించిన కాలంలోపల డివిజన్ స్థాయిలో పరిస్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరి అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు. రెవిన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువులోగా పరిస్కారం చేస్తామనే భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు, సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో స్తంభించిన పారిశుద్ధ్యపనులు.

## వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు కన్నెత్తి చూడని అధికారులు.



సి. బెళగల్ డిసెంబర్ 10. మండల కేంద్రంలోని సి.బెళగల్ గ్రామపంచాయతీ లోగల ఎస్సీ కాలనీ యందు పారిశుధ్య పనులు చేపట్టక మురికి కాలువల యందు ఎక్కడి వ్యర్థాలు అక్కడే మురికి నీరు చేరి నిల్వ ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు జరగడంలేదని తేటతెల్లమవుతుంది. దీంతో కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు నాయకులకు గతంలో పలుమార్లు తమ గోడును వివరించినను సదరు ఘటన పై స్పందించలేదు. మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపించి అనేక విష జ్వరాల బారిన పడిన సందర్భాలు ఎన్నో. కానీ ఇంత జరుగుతున్నా అధికారులు గానీ, నాయకులు గాని కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. వెంటనే ఎస్సీ కాలనీలో పారిశుద్ధ పనులు చేపట్టి విష జ్వరాలు , వ్యాధుల బారిన పడకుండా చూడాలని సంబంధిత అధికారులు, నాయకులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# నేల సంరక్షణ పద్దతుల పై రైతులకు అవగాహన ఏవో

సి బెలగల్ పరిధిలోని సంగాల గ్రామ రైతు సేవా కేంద్ర లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాల యాజమాన్యం నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు వివరించారు ముఖ్యంగా రైతులు భూసారాన్ని కాపాడుకోవా లని అదేవిధంగా నాణ్యమైన అధికటి ఇవ్వబడులు సాధించాలి అంటే రైతులు అధిక నికర ఆదాయాన్ని పొందడానికి సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అందులో భాగంగా రైతులకు పంట అవశేషాల యాజమాన్యం సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులు అధిక దిగుబడులను సాధిస్తారని తెలియజేశారు. పంట అవశేషాల యాజమాన్యం అంటే పంట కోసిన తర్వాత చెత్త మరియు చెదారం పంట మోళ్ళూ ఇవి అన్ని మొక్క భాగాలు మొదలైనవి. అంటేవాడుక భాషలో,వరి చెత్త, ప్రత్తి కట్టె, కంది కట్టె, జొన్న సజ్జ కట్టె, మొక్కజొన్న చొప్ప, మొదలగునవి అని తెలిపారు. ఈ పంట అవశేషాలు భూసార పరీరక్షణ, సుస్థిర వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అదే విధంగా అంతర పంటలు సాగు చేసుకోవాలన్నారు. పట్టా అవశేషాలను కాల్చడం ద్వారా వచ్చే అనర్థాలు, నేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంది. ఈ అవశేషాలనుకాల్చడం వల్ల దుమ్ము దుళి వల్ల కార్బన్డయాక్సైడ్ అధికమవుతుంది, కాల్చివేత వల్ల కార్బన్ దయాక్సైడ్ మరియు వెలువడి నైట్రైస్ ఆక్సైడ్ వల్ల భూమి వేడి ఎక్కడం జరుగుతుంది, అదేవిధంగా పంట అవశేషాల ఉపయోగాలు పశువులకు మేతగా మరియు బెడ్డింగ్ లకు ఉపయోగిస్తారు. కంపోస్ట్ ఎరువుల తయారీలో వాడుతారు. బయోగ్యాస్ , ఇథనాల్, పుట్టగొడుగుల పెంపకంలో ఉపయోగిస్తారు. అదేవిధంగా నేలలో తేమను పరిరక్షించే విధంగా మల్చింగ్ కు ఉపయోగిస్తారు. తర్వాత రబీ సీజన్లో సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,ఎఈఓ హిమబిందు,విఎఏ దేవ కుమార్,ఎంపిఈఓ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 10:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.

బుధవారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఎఐ పిడి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జాతీయ రహాదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణ పై ఉన్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యల పై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటో్స్ ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**వేములవాడ ప్రజాబలం దినపత్రిక డిసెంబర్ -10** వేములవాడ పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటో్స్ ఒలంపియాడ్ ఫస్ట్ లెవెల్ పరీక్షల్లో 389 విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమారి మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారని సెకండ్ లెవెల్ పరీక్ష రాయడానికి ఉత్తీర్ణులయ్యారని ఇలాంటి పోటీ తత్వం పిల్లల్లో ఉన్నప్పుడే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమిక్ కో ఆర్డినేటార్స్ లీలావతి, డి. అంజయ్య, అరుణ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల సర్పంచ్ అభ్యర్థి తెలుగు మౌనిక శ్రీనివాస్, ను గెలిపిద్దాం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, పిల్లిగుండ్ల,గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా తెలుగు మౌనిక శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపారు తెలుగు మౌనిక శ్రీనివాస్ అనేక స్వచ్ఛంద సంస్థల్లో వారు చేసిన సేవలు ప్రశంసనీయం మరియు గ్రామ ప్రజలతో ఎంతో ఆప్యాయంగా అన్యోన్యంగా అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వం ఉన్న వారు అని తెలిపారు ఒకసారి గ్రామ ప్రజలందరు కలిసి మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుకు వేసి గెలిపించండి నేను నా వంతుగా గ్రామానికి అభివృద్ధి చేసే దిశగా నా వంతు సహాయ సహకారాలు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామ అభివృద్ధి బాధ్యత నాది అని తెలుగు శ్రీనివాస్ తెలిపారు

## సబ్ స్టేషన్ అధికారుల భూకబ్జా.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్డులో గల సర్వేనెంబర్ 112 లో ( ప్రభుత్వ భూమి ) ఉన్నటువంటి సబ్ స్టేషన్ అధికారులు సబ్ స్టేషన్ చుట్టూ హద్దులు నిర్మించుకునే క్రమంలో రోడ్డుకు పక్కనే ఉన్నటువంటి వరద కాలువను పూడ్చి అట్టి స్థలములో కందకం తవ్వుతున్నారు. ఈ కందకం తవ్వడం వల్ల పైనుండి వచ్చే వరద నీరు ఎటు వెళ్లకుండా అక్కడే ఆగిపోయి అక్కడి రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదమున్నది. ఈ సబ్ స్టేషన్ ఉన్న భూమి పరిధిని దాటి అక్కడ ఉండే వరద కాలువలోకి చొచ్చుకొని వచ్చి ఇట్టి నిర్మాణం చేపడుతున్నారు మరియు ఈ సబ్ స్టేషన్ కు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టును ధ్వంసం చేసినారు. ఆ కల్వర్టును పూర్తిగా మట్టి మరియు చెత్తతో నింపినారు. దీనివల్ల ప్రతి సంవత్సరం వచ్చే వర్షాల వల్ల అక్కడ చిన్నపాటి చెరువుగా తలపించే అవకాశం ఉన్నది. ఈ నిర్మాణం పూర్తయితే ఆ దారిలో వచ్చే, వెళ్లే వాహనదారులకు మరియు స్థానికంగా నివసించే ప్రజలకు ఇట్టి సబ్ స్టేషన్ ను అనుకొని ఉన్న చుట్టుప్రక్కల రైతులకు వర్షాకాలంలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. సెస్ అధికారులు ఈ నిర్మాణాన్ని పునర్ పరిశీలించి అక్కడ ఉన్న వరద కాలువను పునరుద్ధరించాలని పడిగల నరేష్, పి. మహేష్, సిహెచ్, శివ, పి. శ్రావణ్ కుమార్ లు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పడమటి రమేష్

### ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా
### గ్రామ అభివృద్దే తమ ఏకైక లక్ష్యం
### గ్రామ సర్పంచ్ అభ్యర్థి, పడమటి రమేష్

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: ఈనెల 14న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో, పుల్కల్ మండల పరిధిలోని, ముదిమాణిక్యం గ్రామానికి చెందిన, (బిఆర్ఎస్ )బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అయిన, పడమటి రమేష్, ప్రచారంలో దూసుకుపోతున్నారు,





పోటీలో అధికార పార్టీ అభ్యర్థి ఉన్నప్పటికీ, ఆ పార్టీ అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలవడమే, తమ ఏకైక లక్ష్యమని, ఆయన అన్నారు, అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, నెరవేర్చడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలం చెందిందన్నారు , గతంలో తమ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఇచ్చిన ప్రతి ఒక్కహామీని, అమలు చేసి చూపించామన్నారు, తమ నేత కేసిఆర్ హయాంలో జరిగిన, అభివృద్ధి పనులు ఏ పార్టీ హయాంలో జరగలేదన్నారు, కావున ఇప్పటికీ ప్రజల్లో నమ్మకం కోల్పోయిన, అధికార కాంగ్రెస్ పార్టీకి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో, తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని, వారన్నారు, కావున తమను ప్రజలు ఆశీర్వదించి, గౌను, గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి, తమను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఆయన ఓటర్లను కోరారు, అంతేకాకుండా తాము గ్రామ సర్పంచ్ గా గెలిచిన వెంటనే, గ్రామంలో నెలకొన్న సమస్యలను, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా, పనిచేస్తామన్నారు, గ్రామంలో మురికి కాలువలు, సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు ప్రతినిత్యం అవసరమయ్యే, ప్రతి పనిని కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు, పనిచేస్తామన్నారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సాధక బాధకాలను వెనువెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు, కావున గ్రామ ప్రజలు తమను ఆశీర్వదించి, తమ అమూల్యమైన ఓటును, గౌను, గుర్తుపై వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని, ఆయన గ్రామ ప్రజలను కోరారు......

## నేడే స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికలు.
## ఎన్నికలకు సర్వం సిద్ధం. వేములవాడ ఆర్డీవో రాదాబాయి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు జరగబోయే మొదటి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు వేములవాడ ఆర్డిఓ రాదాబాయి తెలిపారు. వేములవాడ ఎంపీడీవో కార్యాలయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సామాగ్రి నీ పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ ఆర్డీవో రాధాబాయి మాట్లాడుతూ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు మండలాలలో వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాలను 25 రూట్లుగా విభజించి, 2250 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు, అదనపు భద్రత సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఓటు వేసే ప్రతి ఒక్కరూ ఏదైనా 18 గుర్తింపు కార్డులలో ఒక కార్డు చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ ఉన్నతాధికారి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఐదు మండలాలలో జరిగే ఎన్నికలలో ఉదయం ఏడు గంటల నుండి ఒంటి గంట వరకు ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఫలితాలు వెలువడిన వెంటనే సర్పంచుతోపాటు ,ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి వెంటనే గెలిచిన అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం చేపించి ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ముగ్గురు సస్పెండ్

వికారాబాద్ గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సస్పెండ్ చేసారు. బుధవారం బషీరాబాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్కచర్ల మండలానికి చెందిన పటేల్ చెరువు తండా ఎస్జిటి మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహనా, పెద్దేముల్ మండల్ ఎంపీపీఎస్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ లకు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులుగా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు, కేటీఆర్ ప్రమాద బీమా. చల్మెడ ఆరోగ్య ధీమా.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ కరీంనగర్ లోని చల్మెడ ఆసుపత్రి తరపున త్వరలోనే ఆరోగ్య కార్డులు అందిస్తామని వేములవాడ బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.

బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ భవన్లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన కేటీఆర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ తరపున జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా కేటీఆర్ అందించడం చాలా ఆనందంగా ఉందని, అలాగే ఆటో డ్రైవర్ల కుటుంబానికి భరోసాను కల్పించిన వారు అవుతారని ఆయన అన్నారు. అలాగే చల్మెడ ఆసుపత్రి తరపున త్వరలోనే జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ ఆరోగ్య భీమాను స్వయంగా అందిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లువిరుస్తున్నాయి. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్ )డిసెంబర్ 10** జనావాసాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో ఇండ్లను ఆనుకొని భారత్ గ్యాస్ గోదాం నిర్మిస్తున్నారని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఇటీవల కలిసి పిర్యాదు చేశారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి అల్లా ఉద్దిన్ కోటి ప్రాంతంలో పర్యటించి గ్యాస్ గోదాం నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతంలో, ఇండ్ల మధ్యలో గ్యాస్ గోదాం నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. నివాస గృహాల మధ్య నిర్మిస్తున్న గ్యాస్ గోదాం వలన భవిష్యత్ లో ప్రమాదాలు ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అమీర్ పేట లోని రేణుక నగర్ లో ఉన్న గ్యాస్ గోదాం వలన ఆప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే గ్యాస్ గోదాం నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, పనులను నిలిపే వేసేలా నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో స్థానిక ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ గ్యాస్ గోదాం ఏర్పాటు చేయడాన్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట %ఐజ% శ్రీనివాస్, హైడ్రా అధికారి మోహన్ రావు, టౌన్ ప్లానింగ్ %ూజూ% సురేష్, AE జమీర్, సివిల్ సప్లై అధికారి జ్యోతి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, కరీంలాలా, ఫాజిల్, రాజేష్ ముదిరాజ్, అష్రాఫ్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.



కమిషనర్ తో మాట్లాడిన తలసాని

సనత్ నగర్ లోని అల్లా ఉద్దిన్ కోటి లో జనావాసాల మధ్య గ్యాస్ గోదాం నిర్మాణం కోసం GHMC ఇచ్చిన అన్ని అనుమతులను వెంటనే రద్దు చేయాలని, జరుగుతున్న పనులను అడ్డుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ GHMC కమిషనర్ కర్ణన్ ను కోరారు. గ్యాస్ గోదాం ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అక్కడి నుండే కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. గోదాం నిర్మాణం కోసం ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కమిషనర్ తో పాటు అన్ని శాఖల అధికారులకు లేఖలను అందజేశారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో గ్యాస్ గోదాం నిర్మాణ పనులు నిలిపి వేయాలని అధికారులు నిర్వాహకులను ఆదేశించారు.

# ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్11(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా** మర్పల్లి మండలం కొంషట్ పల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి దశరథ్ గౌడ్ మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు నేను గత ఐదు సంవత్సరాలు కొంషట్ పల్లిఎంపీటీసీగా పనిచేసి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందనీ తెలిపారుఈకార్యక్రమంలో అభ్యర్థి దశరథ్ గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు

# గ్రామ అభివృద్ధి సంక్షేమమే నాలక్ష్యం

## గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని గెలిపించాలి

## కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్న




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలి స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పుల్కల్ మండల పరిధిలోని బస్వపూర్, గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమి రెడ్డికి, కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరుతూ, గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు,

ఈ సందర్భంగా పట్లోళ్ల భూమి రెడ్డి, మాట్లాడుతూ,గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు,రాష్ట్రంలో ఇంకా 3 ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, మంత్రి, దామోదర్ రాజనర్సింహ,ఆశీర్వాదంతో గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.



ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని, కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు, ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపార,ఈఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి,మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రన్నీ ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9 రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర,అని కొనియాడారు. సన్నాలకు 500,రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ అవసరాలకు 200,యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు, గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు, నాకు సాధ్యమైనంత వరకు సిసి రోడ్లు నిర్మాణం, కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు...

# భూచన్ పల్లి లో ఉపుఅందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లాబీ మర్పల్లి మండలం భుచన్పల్లి గ్రామంలో ఊపు అందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తెలిపారు అదేవిధంగా ఆరవ వార్డు అభ్యర్థి వార్డు మెంబరు సువర్ణ రఘుపతి రెడ్డి గౌను గుర్తుకు ఓటేసిభారీ మెజార్టీతో గెలిపించాలని ఆరో వార్డు సభ్యులు పెద్దలు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని సర్పంచ్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కత్తెర గుర్తుకు ఓటేసి ఆరవ వార్డు సువర్ణ రఘుపతి కి గౌను గుర్తుకు ఓటేసి ఇద్దరు వ్యక్తులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరూ మమేకమై సర్పంచును గెలిపించి గ్రామ అభివృద్ధికి మన వంతు కృషి చేద్దామని ఆరోవార్డు సభ్యులు తెలిపారు

# మానవ హక్కుల అవగాహనకై విద్యార్థుల ర్యాలీ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 10:**మందమర్రి పట్టణంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్ తెరిసా పాఠశాల విద్యార్థులచే మానవ హక్కుల పై అవగాహన కలిగించేందుకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ మహిళా మదర్ తెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వీస్ సెక్యూరిటీ ఫౌండర్ కె. భువనేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు సమాజంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవించడానికి హక్కులను విధులను ఏర్పాటు చేయడం జరిగిందని మానవ హక్కులను మనమంతా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని కుల మత భేదాలు లేకుండా సమానత్వంగా జీవించడానికి మానవ హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఏర్పాటు చేసిందని వాటిని అనుసరిస్తూ రాజ్యాంగబద్ధంగా విధానం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా పాఠశాల విద్యార్థులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లిగుండ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## ఆకుల పద్మ సంజీవరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 10 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో ఆకుల పద్మ సంజీవరెడ్డి గుర్తు ఉంగరం, ఉంగరం గుర్తుకు భారీ మెజార్టీతో ఓటేసి గెలిపించాలని తెలిపారు పెళ్ళికానుకగా ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఐదు వేల పదకొండు రూపాయలు చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించి 5011 రూపాయలు మినరల్ వాటర్ ప్లాంట్ అర్హులకు పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు ఐమాక్స్ లైట్స్ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్కులు మల్లన్న గుడి నుంచి హనుమాన్ మందిర్ వరకుడబల్ సిసి రోడ్లు మల్లన్న గుడి వద్ద బోరు వైకుంఠధామం దగ్గర బోరు ఇలా గ్రామాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేస్తామని మీ అమూల్యమైన ఓటు మాకు వేసి గెలిపించాలని ఆకుల పద్మ సంజీవరెడ్డి తెలిపారు

# సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 10** మందమర్రి ఏరియాలోని సింతాస్ ఆఫీస్ నందు 25 వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథి శ్రీమతి ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ మందమరి ఏరియా సేవా అధ్యక్షురాలు విచ్చేసి మొదటగా అందరికీ 25 వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

అనంతరం సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈ యొక్క 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ సంవత్సరం నా చేతుల మీద జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



అలాగే సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతయేకాక ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని అందులో భాగంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎంతోమంది యువతి యువకులకు, మహిళలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా వారికి చేయుతనిస్తుందని అన్నారు.

అంతేకాకుండా మహిళలకు కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్ మరియు యువతీ యువకులకు కంప్యూటర్, పోలీస్, ఆర్మీ రిక్రూట్మెంట్ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వారి కాళ్లపై వారు నిలబడేలాగా వారి కుటుంబాలకు ఆదాయం వచ్చేలాగా స్వయం ఉపాధి కల్పిస్తుంది అని అన్నారు. అంతేకాకుండా వారు నేర్చుకొని వారు కుట్టిన ప్రతిదీ కూడా ఇంటర్నేషనల్ నాంపల్లి ఎగ్జిబిషన్ హైదరాబాదు లో సేల్స్ చేసుకునే విధంగా స్టాల్ ను కూడా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిందని అన్నారు. మహిళలందరూ కూడా సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శంకర్. లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి మనీ, ట్రెజరర్ శ్రీమతి కవిత, సేవ మెంబర్స్ రజిత, సేవ కోఆర్డినేటర్ నెల్సన్ మరియు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ మేడమ్ లు పాల్గొన్నారు.

# కొంషట్ పల్లి గ్రామాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా, మన్నే సుధాకర్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్,10(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా** :మర్పల్లి /మండల పరిధిలోని కొంషట్ పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న మన్నె సుధాకర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, మా గ్రామంలోని ప్రతి చెల్లి పెళ్లి కానుకగా 10, 116 కానుక పెద్దన్నయ్యగా ఇస్తానని సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు, గ్రామంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థికంగా 5011 రూపాయలు సహాయం చేస్తానని తెలిపారు తాగునీరు, రోడ్లు



పారిశుద్ధ్యం వీధి దీపాలు డ్రైనేజీ సిసి రోడ్లుగ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు కృషి చేస్తానని సభముఖంగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తా ఉన్నాను. అన్ని వర్గాల ప్రజలు మమేకమై భ్రమరతం పడుతూ ఆహ్వానిస్తున్నరని తెలిపారు అదేవిధంగాప్రజలు అందరూమమేకమై ప్రచార కార్యక్రమానికి ఉత్సాహం చూపుతున్నట్లు అన్ని వర్గాల వారూ బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారుగెలుపు పక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు నేను చేసిన సేవ కార్యక్రమాలు గ్రామ ప్రజలు గుర్తించి నాకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయబ్ గౌడ్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ సర్పంచ్ అభ్యర్థి మన్నే సుధాకర్ సుధాకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలని సర్పంచ్ అభ్యర్థిని మన్నే సుధాకర్, కత్తెర గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు.

# రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు..

## భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్ పో లా ఉంది

హైదరాబాద్ డిసెంబర్ 10 ;రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్ పో లాగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు విమర్శించారు. ఫ్యూచర్ సిటీ వేదికగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో పరువు పోగొట్టుకున్నదని అన్నారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందని ఎద్దేవా చేశారు.విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. విజన్ డాక్యుమెంట్ ప్రిపరేషన్ లో కమిట్మెంట్ లేదు. ఆ డాక్యుమెంట్ కు శాంటిటీ లేదని అన్నారు. అక్షరాలు, అంకెలు, రంగు రంగుల పేజీలతో అర్థం లేకుండా అల్లిన అబద్ధాలు, అర్థ సత్యాల ‘విజన్ లెస్’ డాక్యుమెంట్ అది అని అన్నారు. రెండేళ్ల పాలన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడానికి రేవంత్ రెడ్డి చేసిన పీఆర్ స్టంట్ గ్లోబల్ సమ్మిట్ అని విమర్శించారు. గ్లోబల్ సమ్మిట్ అని మూడు నెలల నుంచి ఊదరగొట్టారని.. 18 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 5వేల మంది విదేశీ ప్రతినిధులు వస్తరు అన్నారని.. మంత్రులు పోయి ఒక్కో ముఖ్యమంత్రికి స్వయంగా ఆహ్వాన పత్రికలు అందించారని గుర్తుచేశారు. కనీసం ఒక్క ముఖ్యమంత్రి రాలేదు, 5వేల మంది విదేశీ రిప్రెజంటేటివ్స్ రాలేదు. ఒక్క మీ పార్టనర్ డీకే శివకుమార్ తప్ప అని అన్నారు. చివరకు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ ఎంపీలు కూడా రాని పరిస్థితి ఉందని విమర్శించారు.గ్లోబల్ సమ్మిట్‌లో గ్లోబల్ రిప్రెజెంటేటివ్స్ కరువయ్యారని అన్నారు. ఆఖరుకు ఎంబీఏ విద్యార్థులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కోట్ వేసి తెచ్చి కూర్చోబెట్టారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ కాదు అది లోకల్ సమ్మిట్.. అట్టర్ ఫ్లాప్ పొలిటికల్ షో ఇది అని విమర్శించారు. ఫార్మా సిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ అని, ఆ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల కోసం గ్లోబల్ సమ్మిట్ అని.. అందమైన కట్టుకథ అల్లినవు రేవంత్ రెడ్డి? బయోస్కోప్ సినిమా చూపించావు.. భూముల స్కాం అయిపోయింది.. పవర్ స్కాం అయిపోయింది.. లిక్కర్ స్కాం అయిపోయింది.. ఇప్పుడు ఇగ రియల్ ఎస్టేట్ స్కాం మొదలు పెట్టిండు అని మండిపడ్డారు. రేవంతు గ్లోబల్ సమ్మిట్ పెట్టింది ఫోర్త్ సిటీ వైపు రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కోసమే కానీ, పెట్టుబడుల కోసం కాదు అని అందరికీ అర్థం అయ్యిందని అన్నారు.ఫార్మా సిటీ పక్క భూములు ముందుగానే మీ బినామీలతో కొనిపించి లే అవుట్లు చేసి రెడీగా పెట్టుకున్నాడని అన్నారు. ఇప్పుడు అక్కడ గ్లోబల్ సమ్మిట్ అని పెట్టీ, ఆ భూములను తెగ నమ్మడానికి ప్లాన్ వేశావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాం కు తెరతీశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు తెచ్చింది లేదు, ఉద్యోగాలు ఇచ్చింది లేదు. రెండేళ్లుగా పెట్టుబడుల పేరిట కట్టు కథలు తప్ప చేసింది ఏం లేదని అన్నారు.2024 జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల మంత్రి దావోస్ సమావేశానికి వెళ్లారని తెలిపారు. 40,232 కోట్ల పెట్టుబడులు సాధించినం అని, 2,500 ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తయని చెప్పారని గుర్తుచేశారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని నిలదీశారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్ -2024 నిర్వహించిందని గుర్తుచేశారు. 100 దేశాల కంపెనీలు పాల్గొన్నరూ, 20 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నం అని డబ్బా కొట్టారని తెలిపారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. జనవరి 2025 వరల్డ్ ఎకనామిక్ ఫోరం దావాస్ లో జరిగిన సమావేశం సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారని తెలిపారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నం అని అక్కడ ఎంతో తిరిగినట్లు, ఎంతో కష్ట పడ్డట్లు సూటు బూటు వేసుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెట్టించుకున్నారని పేర్కొన్నారు. అంతా అయిపోయినంక 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు లక్షా డెబ్బై ఎనిమిది వేల కోట్ల (1.78లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్నదని ఘనంగా ప్రకటించారని.. ఈ ఒప్పందాల ద్వారా 49,550 ఉద్యోగాలు వస్తయి అన్నరని తెలిపారు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు.పెట్టుబడులు తెస్తం అని రెండు సార్లు దావోస్ పోయిండు. అమెరికా పోయిండు. సౌత్ కొరియా పోయిండు. ఆస్ట్రేలియా పోయిండు, సింగపూర్ పోయిండు, జపాన్ పోయిండు. ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయని హరీశ్‌రావు నిలదీశారు. నిన్న, మొన్న రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్ లో ఏకంగా 5లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు, వేల సంఖ్యలో ఉద్యోగాలు అంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాలు విసిరారు. దమ్ముంటే స్వీకరించాలని అన్నారు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి నువ్వు తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దావోస్ పెట్టుబడులు, అమెరికా, సౌత్ కొరియా, జపాన్, సింగపూర్ కంపెనీలు ఎక్కడకు పోయాయి, పెట్టుబడులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు.

# నంద్యాల- గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లు నడపండి సార్.

## ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ నంద్యాల నుంచి కర్నూలుకు (బేతంచెర్ల- దుపాడు మధ్య) కొత్త రైలు మార్గం త్వరగా చేపట్టండి సార్

## పార్లమెంట్ లో నంద్యాల రైల్వే సమస్యలపై గళ్లమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి పూట రైళ్లు నడపాలనీ, నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ కర్నూలు (దుపాడు) వరకు కొత్త రైలు మార్గం వేయాలని బుధవారం పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు. నంద్యాల నుండి గుంతకల్లు వైపు నాలుగు రైళ్లు ఉన్నాయనీ, ఆ నాలుగు రైళ్లు చాలా విచిత్రమైన సమయాల్లో ప్రయాణిస్తాయనీ, అన్ని రైళ్లు అర్ధరాత్రి 12:55, 1:30, 2:20, రాత్రి 8:20కి ఒక రైలు ఉందనీ, కాబట్టి రోజువారీ రైలు ప్రయాణికులు, విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళేవారు రైలులో ప్రయాణించే వేలాది మంది ఉన్నారనీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి దయచేసి ఈ మార్గానికి చాలా ఉపయోగకరంగా ఉండే రోజువారీ పగటిపూట మెమో రైలు లేదా ప్రయాణీకుల రైలును అందించమని అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కోరారు.పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అడిగిన నంద్యాల, గుంతకల్లు మధ్య ఎంపీ శబరి నియోజకవర్గంలో పగటిపూట రైలు లేకపోవడం గురించి ఒక నిజమైన సమస్యను లేవనెత్తారనీ, నేను ఇది పరిశీలించాను. నంద్యాలలోని నిర్వహణ సౌకర్యాలకు సంబంధించి సాంకేతిక సమస్యలు ఉన్నాయని, గుంతకల్లులో ఎఅఈ కోచ్ ల కోసం కొంత నిర్వహణ సౌకర్యం ఉందని, కానీ నంద్యాలలో నిర్వహణ సౌకర్యం లేదని. కాబట్టి, కొంత పరిష్కారాన్ని కనుగొనమని, ఈ సమస్యను పరిష్కరించే మార్గాన్ని కనుగొనమని నేను రైల్వే నిపుణులు బృందాన్ని కోరాననీ, ఇక్కడ. నేను ఫీల్డ్ అధికారులతో కూడా త్వరలో వివరంగా చర్చిస్తానని, వీలైనంత త్వరలో పరిష్కారం కనుగొనబడిన వెంటనే, నేను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలియజేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారు.అలాగే నంద్యాల నుంచి కర్నూలు కు కొత్త రైలు మార్గం ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో రెండవ ప్రశ్నగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం నంద్యాల నుండి డోన్ మీదుగా కర్నూలుకు రైలు మార్గం దాదాపు 130 కిలోమీటర్ల దూరం ఉందని, నంద్యాల నుండి వయా బేతంచెర్ల మీదగా ఓర్వకల్లు పారిశ్రామిక హాబ్ ను కలుపుతూ (దుపాడు ) కర్నూలు వరకు కొత్త రైలు మార్గం నిర్మిస్తే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ఈ కొత్త రైలుకు 2023 లోనే డి పి ఆర్ నమోదు చేసి, వాస్తవానికి మంజూరు దశలో ఉందని, ఈ సమస్య పరిష్కారం చేసి కొత్త రైలు మార్గం వేయాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్లును పారిశ్రామిక హాబ్ గా ప్రకటించి అవసరమైన నిధులు, భూమి కేటాయించిందని, కాబట్టి, డీపీఆర్ కు నిధుల కేటాయింపు చేసి నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా కర్నూలుకు కొత్త రైలు మార్గం పూర్తి చేయాలని పార్లమెంట్ లో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ

హైదరాబాద్ డిసెంబర్ 10 ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ తగలింది. సీఎం వాహనం క్యాంపస్‌లోకి ప్రవేశించగానే విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం సొంతంగా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడంపై మండిపడ్డారు.విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి తన వాహనంపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. ఇదిలావుంటే సీఎం ఓయూ సందర్శన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడే బారీకేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను కట్టడి చేశారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com